TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ...? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406


నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...


సంపుటి : 3 సంచిక : 154 | శుక్రవారం 29-05-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 8 వెల 3 /-

# కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టిందెవరు?

## ఎన్టీఆర్ లేకుండానే నాయకులయ్యారా?: రేవంత్‌రెడ్డి

- »దేశం గర్వించదగిన నేత ఎన్టీఆర్ అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు
- »అంబేడ్కర్, ఇందిరాగాంధీ, ఎన్టీఆర్‌ను జాతిరత్నాలుగా కొనియాడిన సీఎం
- »అమీర్‌పేట మైత్రీవనం సర్కిల్‌లో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ
- »కాంగ్రెస్ సీఎం అయినా ఎన్టీఆర్‌కు గౌరవం ఇవ్వడం గర్వకారణమన్న రేవంత్





హైదరాబాద్: దేశం గర్వించదగిన గొప్ప నేత ఎన్టీఆర్ అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఎన్టీఆర్, ఇందిరాగాంధీ స్ఫూర్తితో తమ ప్రభుత్వం పాలన కొనసాగిస్తోందని చెప్పారు. తమకు ఇందిరాగాంధీ ఎంత ముఖ్యమో.. ఎన్టీఆర్ కూడా అంతే ముఖ్యమన్నారు. అమీర్‌పేట మైత్రీవనం సర్కిల్‌లో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు.

"దేశ చరిత్రను ఎవరూ చదవాలన్నా, స్ఫూర్తి పొందాలన్నా ముగ్గురు జాతిరత్నాలను స్మరించుకోవాలి. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, మాజీ సీఎం ఎన్టీఆర్ జాతిరత్నాలు. నిరంతరం వారి కీర్తి ప్రతిష్ఠలు, నిర్ణయాలను గుర్తుచేసుకోవాలి. అంబేడ్కర్.. పురుషులతో సమానంగా మహిళలకు ఓటు హక్కు కల్పించారు. ఇందిరాగాంధీ.. భారత్‌ను ప్రపంచ దేశాల ముందు తలెత్తుకునేలా చేశారు. భూసంస్కరణలతో పేదలకు ఎంతో లబ్ధి చేకూర్చారు. తెలుగుజాతిలో స్ఫూర్తి నింపిన నేత ఎన్టీఆర్. బడుగు, బలహీనవర్గాల కోసం ఎన్నో కార్యక్రమాలు అమలు చేశారు. కాంగ్రెస్ సీఎం, పీసీసీ చీఫ్ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఎలా ఆవిష్కరిస్తారని కొందరు ప్రశ్నిస్తున్నారు. కులమతాలు, ప్రాంతాలు, భాషలకు అతీతంగా దేశం గర్వించదగిన నాయకుడు ఎన్టీఆర్. అందుకే ఆయన విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డులో ఆవిష్కరించుకున్నాం. నాకు జీవితకాలం గుర్తుండిపోయే మధుర జ్ఞాపకం. ఈ విషయంలో ఎవరు ఎలాంటి విమర్శలు చేసినా భయపడను. ఆనాడు ఇందిరాగాంధీ.. తెలంగాణ ప్రాంతం నుంచి పీవీ నరసింహారావు, మర్రి చెన్నారెడ్డి, వెంకటస్వామిలాంటి నేతలను అందించారు. ఎన్టీఆర్.. తెలంగాణ ప్రాంతానికి తుమ్మల నాగేశ్వరరావు, మండవ వెంకటేశ్వరరావు, కడియం శ్రీహరి, దేవేందర్‌గౌడ్, మోత్కుపల్లి లాంటి నాయకులను అందించారు. కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టింది ఎవరు? ఎన్టీఆర్ నీడన బతికిన మీరు ఆయన్ను తక్కువ చేసి మాట్లాడటం సమంజసమా? ఎన్టీఆర్ లేకుండానే నాయకులయ్యారా? ఆయన ఆశీర్వాదంతోనే పాలితులుగా ఉన్న ఎంతో మంది పాలకులయ్యారు. గ్రామాల్లో పటేల్ పట్వారీ వ్యవస్థను ఎన్టీఆర్ రద్దు చేసి పేదలకు విముక్తి కల్పించారు. ఆయన పేరు పెట్టుకున్న కొందరు నకిలీలు కూడా రాజకీయాల్లో ఉన్నారు" అని రేవంత్ వ్యాఖ్యానించారు.

# ఎన్టీఆర్‌ది చెరిగిపోని సంతకం

## ఎక్స్ వేదికగా చిరంజీవి నివాళి




# జగన్.. ఈసారి మీకు ఆ ఛాన్స్ ఇవ్వం:




# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు



అంతర్జాతీయ మార్కెట్‌లో బులియన్ ధరలు పడిపోవడం, డాలర్ బలపడటం వంటి కారణాలతో భారత మార్కెట్‌లో పసిడి ధరలు దిగివచ్చాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గుముఖం పడుతున్నట్టు వార్తలు వస్తున్న నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఈక్విటీ మార్కెట్లు, కరెన్సీ మార్కెట్లు పుంజుకుంటున్నాయి. దీంతో బంగారం, వెండి ధరలు దిగి వచ్చాయి. పేజి 2లో ▶




# పార్టీలో మహిళా నాయకత్వానికి ప్రోత్సాహం

## పార్టీలో ఎప్పటికప్పుడు సంస్కరణలకు శ్రీకారం
## 11లక్షల మంది మహానాడు కోసం రిజిస్టర్ చేశారు
## మహానాడులో ఇష్టాగోష్టిగా మాట్లాడిన లోకేశ్

11 లక్షల మంది పార్టీ క్యాడర్ హాజరై.. మహానాడు మరో సంచలన రికార్డు నమోదు చేసుకుందని టీడీపీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ అటెండెన్స్‌లో వారంతా నమోదు చేయించుకున్నారని వివరించారు. గురువారం మహానాడులో మంత్రి లోకేశ్ ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాష్ట్రంలోని నియోజకవర్గాల్లో ఇప్పటి నుంచే మహిళా నాయకత్వాన్ని తయారు చేస్తామన్నారు. పార్టీలో ఎప్పటికప్పుడు సంస్కరణలు తీసుకురావాల్సి ఉందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ కాలం నుంచి పార్టీలో మార్పులు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. పదవీకాల పరిమితిని తీసుకు వచ్చింది తామేనని ఈ సందర్భంగా నారా లోకేశ్ గుర్తు చేశారు. ఎన్నికల గురించి కాదు.. సిద్ధాంతపరంగా తాము సంస్కరణలు తీసుకువస్తున్నామని చెప్పారు. గత మహానాడులో తాను ఆరు శాసనాలు గురించి చెప్పానని ఈ సందర్భంగా నారా లోకేశ్ గుర్తు చేశారు. ఇప్పుడు 'నా తెలుగుదేశం.. నా బాధ్యత' అని నిర్ణయం తీసుకున్నామన్నారు. పేజి 2లో ▶

# మద్యం కుంభకోణం కేసు..

## కొనసాగుతున్న విజయసాయిరెడ్డి విచారణ



హైదరాబాద్: వైకాపా హయాంలో జరిగిన ఏపీ మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఈడీ విచారణ కొనసాగుతోంది. బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయంలో ఐదు గంటలుగా అధికారులు ఆయన్ను విచారిస్తున్నారు. ఈ కేసులో ఇప్పటికే విజయసాయిరెడ్డి రెండుసార్లు విచారణకు హాజరయ్యారు. కుంభకోణానికి సంబంధించి జరిగిన విధాన నిర్ణయాలు, రహస్య ఆర్థిక లావాదేవీలపై ఆయన్ను ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. బ్యాంకు లావాదేవీలు, విజయసాయి అందించిన వివరాలపై అధికారులు ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది.

# దేశానికి ఆదర్శంగా ఫ్యూచర్ సిటీ




## నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రులు భవిష్యత్ అవసరాల దృష్ట్యా నగర నిర్మాణం మంత్రులు పొంగులేటి, శ్రీధర్ బాబుల వెల్లడి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా రూపుదిద్దుకుంటోందని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, శ్రీధర్ బాబు పేర్కొన్నారు. గురువారం ఫ్యూచర్ సిటీలో నిర్మాణంలో ఉన్న ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) కార్యాలయ భవనం, స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఫ్యూచర్ సిటీని అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తోందన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సవాల్‌కు కట్టుబడండి

డబ్బా ఇళ్లు కాదు..డబుల్ ఇళ్లు కట్టిన ఘనత మాది

పొంగులేటి సవావల్‌పై కెటిఆర్ ప్రతిసవాల్



# సంపాదకీయం

## సంక్షోభం కాదు, ఇది 'సువర్ణా'వకాశం!

ఇరాన్ యుద్ధం మహా అయితే కొన్ని వారాలపాటు జరుగుతుందని అనుకున్నాం. కానీ శాశ్వత పరిష్కారం కనుచూపులో కన్పించటం లేదు. ఈ విపత్కర పరిస్థితుల్లో మధ్యకాలిక, దీర్ఘకాల నియంత్రణ చర్యలపై దృష్టి సారించాలి. ఈ సంక్షోభం, రవాణాకు అంతరాయం ఇంకొన్ని వారాలు, నెలలు కొనసాగవచ్చు. భవిష్యత్తులో ఇలాంటి అంతరాయాలు మరిన్ని తలెత్తే అవకాశముంది. వాటికీ సిద్ధం కావాలి.

మన తక్షణ సమస్య-- 2027 ఆర్థిక సంవత్సరానికి భారీ విదేశీ వాణిజ్య లోటును ఎదుర్కోవటం. ఇప్పటికే విదేశీ ద్రవ్య నిల్వలు హరించుకుపోతున్నాయి. చమురు, గ్యాస్ దిగుమతుల ఖర్చే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 230 బిలియన్ డాలర్ల దాకా అయ్యే అవకాశముంది. దీంతోపాటు, బంగారం పట్ల మోజు.. ఫారెక్స్ నిల్వల్ని ఖాళీ చేస్తోంది. గత మూడేళ్లలో 2,273 మెట్రిక్ టన్నుల పసిడిని దిగుమతి చేసుకున్నాం. ఇది ప్రపంచం మొత్తం బంగారం ఉత్పత్తిలో 25శాతం. ప్రస్తుత పసిడి ధరల ప్రకారం, గత మూడేళ్ల దిగుమతుల విలువ 336 బిలియన్ డాలర్లు.

'సంక్షోభం-- వృధా చేసుకోకూడని గొప్ప అవకాశం' అంటారు ఆర్థిక శాస్త్ర నోబెల్ గ్రహీత పాల్ రోమర్. ప్రస్తుత సంక్షోభాన్ని మనం అవకాశంగా మలచుకోవాలి. ఈ నేపథ్యంలో.. బంగారం విషయంలో అందరికీ లాభదాయకమైన పరిష్కారాన్ని ప్రతిపాదిస్తున్నాను. భారత్‌లో బంగారం ఉత్పత్తి నామమాత్రంగానీ.. దిగుమతులు, నిల్వలు మాత్రం ప్రపంచంలోనే అత్యధికం. ఇందులో చాలావరకు ప్రయివేటు వ్యక్తుల వద్ద ఉన్నాయి.రోమన్ సామ్రాజ్యం కాలం నుంచి ఈ సంస్కృతి మన సమాజంలో భాగమైంది. మన దేశం విలాస సరుకుల్ని రోమ్‌కి భారీగా ఎగుమతి చేసేది. సుగంధ ద్రవ్యాలు, ముత్యాలు, ఏనుగు దంతాలు, నాజూకు వస్త్రాలు వంటివి. రుతుపవన ఆధారిత వాణిజ్య మార్గాలను ఇందుకు వినియోగించుకునేది. ఈ ఎగుమతుల నుంచి మనకు భారీ వాణిజ్య మిగులు లభించేది. ప్రతిగా బంగారం, వెండి, వజ్రవైఢూర్యాలు వంటివి పెద్దమొత్తంలో భారత్ దిగుమతి చేసుకునేది. ఈ వాణిజ్యంపై రోమ్‌లో ఆనాటి సుప్రసిద్ధ రచయిత, సేనానాయకుడు ప్లైనీ ది ఎల్డర్ (క్రీ.పూ 23--79) పెద్ద ఫిర్యాదే చేశారు. రోమన్లకు విలాస వస్తువుల పట్ల మోజును ఆసరాగా చేసుకుని రోమ్ సామ్రాజ్యం నుంచి ఇండియా ప్రతి సంవత్సరం 100 మిలియన్ రోమన్ సిక్కాల (సెస్టర్లు అనే నాణేలు)ను కొల్లగొడుతోందని ఆక్షేపించారు. అలా దిగుమతులు మొదలైన కాలం నుంచి.. బంగారాన్ని దాచుకోవటం భారతీయ కుటుంబాలు, మత సంస్థలకు ఆనవాయితీగా మారింది. భారతీయుల వద్ద ఇప్పటికి 35--40వేల మెట్రిక్ టన్నుల పసిడి ఉందని అంచనా. మానవ జాతి చరిత్రలో వెలికితీసిన మొత్తం బంగారంలో ఇది సుమారు 20శాతం. భారత్‌లో ఉన్న ఈ మొత్తం బంగారం విలువ ప్రస్తుత ధరల ప్రకారం 5 ట్రిలియన్ డాలర్లు.

మన సాంస్కృతిక పరంపరలో బంగారు నగలు భాగమైనా, ఆ పసిడి మన దేశంలో నగల తయారీకి ఉపయోగపడటం లేదు. దీంతో విదేశాల నుంచి ఏటా భారీ మొత్తాల్లో దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. పోనీ, డబ్బు రూపంలోకి మార్చి సమాజానికో, కుటుంబానికో అభివృద్ధి అవసరాలకు ఉపయోగపడే పెట్టుబడిగా మార్చుకోగలుగుతున్నామా అంటే-- అదీ లేదు. 98శాతం బంగారం ప్రజల వద్ద ఇళ్లలోనో, లాకర్లలోనో నిరుపయోగంగా ఉంది. రిజర్వు బ్యాంక్ వద్ద 880 మెట్రిక్ టన్నుల వరకు నిల్వలు ఉంటాయేమో.

2015లో ప్రవేశపెట్టిన గోల్డ్ మానిటైజేషన్ పథకం (జీఎంఎస్) కేవలం 37.81 మెట్రిక్ టన్నుల పసిడిని ఉత్పాదక అవసరాలకు మళ్లించింది. అదే ఏడాది తీసుకొచ్చిన సావరిన్ గోల్డ్ బాండ్ (ఎస్‌జీబీ) రూ.72,000 కోట్లను మాత్రమే బాండ్లుగా మార్చగలిగింది. సభ్యుల పెట్టుబడి బాండ్ల ద్వారా పోగైన మొత్తం బంగారం సుమారు 147 మెట్రిక్ టన్నులు. ఇప్పుడు బంగారం ధర చుక్కలు తాకటంతో.. ప్రభుత్వ ఖజానాపై ఆ మేరకు భారం పడుతుంది. ఎస్‌జీబీ హామీల్ని నెరవేర్చటానికి అంచనాలకు మించి ఎక్కువ మొత్తాల్ని నష్టపోవాల్సి ఉంటుంది. ఇంత సంక్షోభంలోనూ ఖరీదైన దిగుమతుల అవసరం లేకుండా, దేశీయ అవసరాలకు మన వద్దే నిరుపయోగంగా నిల్వవుంచిన బంగారాన్ని వినియోగించలేమా? దేశంలో మౌలిక వసతులను, మన ఉత్పాదక శక్తిని పెంచే ప్రయివేటు ప్రాజెక్టులకు అవసరమైన నిధులను సమకూర్చుకోవటం కోసం భారీ బంగారం నిల్వల రూపంలో నిరుపయోగంగా ఉన్న ఈ పెట్టుబడిని ఉపయోగించలేమా?ఎస్‌జీబీలో రిస్క్ ఉన్నమాట వాస్తవం. బాండ్ కొనుగోలుదారులు నగదు చెల్లించి, వర్చువల్ (ఆన్‌లైన్) బంగారాన్ని కొనుగోలు చేస్తారు. బాండ్ విలువ మేరకు వడ్డీ అందుకుంటారు. గడువుతీరే సమయానికి బంగారానికి మార్కెట్‌లో ఎంత విలువ ఉంటే అంత మొత్తాన్నీ పొందే గ్యారంటీ ఉంటుంది. బాండ్‌ల ద్వారా కొనుగోలు చేసిన 147 మెట్రిక్ టన్నుల బంగారానికి ఇప్పటి మార్కెట్ రేటును చెల్లించాలంటే.. ప్రభుత్వం రూ.1,00,000 కోట్లు నష్టపోతుంది.కానీ, జీఎంఎస్ భిన్నమైనది. సరైనరీతిలో మెరుగుపరిస్తే జీఎంఎస్‌లో ప్రజలకు, ప్రభుత్వ ఖజానాకూ మంచి లాభావకాశాలున్నాయి. జీఎంఎస్‌లో తమ బంగారాన్ని యథాతథంగా (భౌతిక వస్తురూపంలో) ప్రజలు బ్యాంకులో డిపాజిట్ చేస్తారు. సురక్షితమైన వడ్డీ ఖాతాను ప్రారంభిస్తారు. ఏటా కొద్దిమొత్తం వడ్డీని ఆర్జిస్తారు. గడువు తీరాక, డిపాజిటర్‌కి బంగారాన్ని డబ్బు రూపంలోనో బంగారు కడ్డీలు, నాణేల రూపంలోనో వడ్డీతో సహా చెల్లిస్తారు. ఇందులో బ్యాంకులకు రిస్క్ చాలా తక్కువ. డిపాజిట్ చేసిన బంగారాన్ని కొంతమేర డిమాండ్‌ను బట్టి దేశీయ మార్కెట్‌కి మళ్లించవచ్చు. దీనివల్ల పసుపు లోహాన్ని దిగుమతి చేసుకోవాల్సిన అవసరం ఉండదు. విలువైన విదేశీ మారక ద్రవ్యాన్ని కోల్పోనక్కర్లేదు. ఈ పథకాన్ని గనక సులభతరం చేసి, డిపాజిట్‌దార్లకు తేలిగ్గా ఉండేలా ప్రక్రియను మారిస్తే.. బంగారాన్ని గణనీయ మొత్తంలో బ్యాంకులు ఆకర్షిస్తాయి.

ప్రయివేటు పౌరులను, కుటుంబాలను దొంగ--పోలీస్ తరహా ప్రశ్నలు అడగకుండా; ఇళ్లలోని బంగారాన్ని వెల్లడించినందుకు పన్నులు విధించకుండా ఉంటేనే అది సాధ్యమవుతుంది. సంఘటిత నేర ముఠాలు అవినీతి సొమ్మును చెలామణిలోకి తెచ్చుకోకుండా జీఎంఎస్‌లో తగిన జాగ్రత్తలని తీసుకోవాలి.

సరైన రీతిలో రూపకల్పన, అమలు చేస్తే.. ఇది మంచి ఫలితాలనిచ్చే అవకాశముంది. లావాదేవీలు సాధారణ బ్యాంకింగ్ కలాపాల్లా జరుగుతాయి. వ్యక్తులు, కుటుంబాలు తాము పొదుపు చేసుకున్న డబ్బుని బ్యాంకుల్లో డిపాజిట్ చేస్తుంటాయి. అవసరం ఉన్నవారికి బ్యాంకులు ఆ డబ్బును రుణంగా వడ్డీకి ఇస్తాయి. డిపాజిట్ చేసిన వారు వడ్డీ పొందుతారు. అవసరమైనప్పుడు డిపాజిట్‌ను ఉపసంహరించుకుంటారు. బంగారాన్ని కూడా మనం అదే రీతిలో చెలామణి చేయవచ్చు. దీనివల్ల పసిడి దిగుమతి భారీగా తగ్గుతుంది. అంతకంటే ముఖ్యం, ఇతర దేశాలనో, ద్రవ్య సంస్థలనో దేబిరించాల్సిన అవసరం లేకుండా.. బంగారం రూపంలో నిరుపయోగంగా ఉన్న అపార పెట్టుబడిని వినియోగంలోకి తేవచ్చు. అభివృద్ధి, ఆర్థిక ప్రగతికి అవసరమైన పెట్టుబడికి వినియోగించవచ్చు. డిపాజిట్ రూపంలోని బంగారాన్ని క్రమంగా దేశ వినియోగ అవసరాలకు మళ్లిస్తారు. ఒక దశాబ్దకాలం గడిచేసరికి, మన ఆర్థిక వ్యవస్థ ఇంకా పరిణతి చెందుతుంది. హరిత సాంకేతికతలు విస్తరిస్తాయి. ఇంధన దిగుమతుల మీద మనం ఆధారపడటమూ తగ్గుతుంది. ఎగుమతులు పెరిగి వాణిజ్య మిగులు ఏర్పడుతుంది. అవసరమనుకుంటే, అప్పుడు అడపాదడపా కొంత బంగారం దిగుమతి మొదలుపెట్టవచ్చు. ఇప్పుడు ఓ పదేళ్ల పాటు పసిడి దిగుమతులకు విరామం అవసరం.'భారతదేశం ఓడిపోతే గెలిచేదెవరు? భారత్ గెలిస్తే ఓడిపోయేదెవరు? అని ప్రధాని నెహ్రూ అన్నారు. ఇప్పుడు దేశం కోసం ఈ లక్ష్యాల్ని నెరవేర్చే సంకల్పాన్ని... ఆర్థిక, బ్యాంకింగ్, పన్నుల, బంగారం, వాణిజ్య రంగాలలో నిపుణులు, ఆభరణాల తయారీదారులు ప్రదర్శించాలి. కలసి కూర్చుని చర్చించాలి. చాలా జాగ్రత్తగా ఆలోచించి ఆకర్షణీయ పథకానికి రూపకల్పన చేయాలి. ఒక అభివృద్ధి చెందిన దేశమవటానికి గొప్ప అవకాశం అందుబాటులోకి వచ్చిన తరుణంలో...భారీ పెట్టుబడిని నిరుపయోగకరంగా దాచిపెట్టటం, బంగారం పట్ల అంతులేని మోజును ప్రదర్శించటం, పెట్టుబడి అవసరం విపరీతంగా ఉన్న సమయంలో 5 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడిని బంగారం రూపంలో నిరుపయోగకరంగా వదిలేయడం తెలివైన పంథా కాదు.

## పార్టీలో మహిళా నాయకత్వానికి ప్రోత్సాహం

మొదటిపేజీ తరువాయి

ఎవరైనా తన ప్రసంగం ముందు నా తెలుగుదేశం.. నా బాధ్యత అని చెప్పాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. ఆలోచించి అందుకు అనుగుణంగా తాము ముందుకు వెళ్లాల్సిఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌లాగా తాము ఏకపక్షంగా ఏకగ్రీవాలు చేసుకోమని చెప్పారు. తాము ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరిస్తామన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో స్థానిక ఎన్నికలలో నామినేషన్ల పేపర్లు లాక్కుని ఎలా వ్యవహరించారనేది అందరం చూశామన్నారు. అందుకనే ఆయన ఏకగ్రీవాలు చేస్తే ఊరుకోమన్నారని చెబుతున్నారని తెలిపారు. నాడు ఆయన చేశాడు కాబట్టే నేడు భయపడుతున్నారంటూ జగన్ వైఖరిని ఈ సందర్భంగా లోకేశ్ ఎండగట్టారు. డీఎస్సీ పరీక్షలు, నియామకాలు పూర్తయిన ఆరు నెలలు తర్వాత అందులో అక్రమాలు జరిగాయని జగన్ ఆరోపించడం ఏమిటని నారా లోకేశ్ సందేహం వ్యక్తం చేశారు. ఆయనకు ఇప్పుడు ట్యూబ్ లైట్ వెలిగినట్లుందంటూ వ్యంగ్యంగా అన్నారు. అప్పట్లోనే కోర్టులో డీఎస్సీపై జగన్ ఎన్నో కేసులు వేయించారని గుర్తు చేశారు. అన్ని పిటిషన్లను కోర్టు కొట్టివేసిందని.. కానీ మమ్మల్ని ఎక్కడా తప్పు పట్టలేదని నారా లోకేశ్ వివరించారు. ఈ అంశంపై దమ్ముంటే చర్చకు రావాలని జగన్‌కు తాను సవాల్ విసిరానని లోకేశ్ గుర్తు చేశారు. దీనిపై జగన్ స్పందిస్తే బాగుంటుందన్నారు. ఒక్క టీచర్ కానీ.. అధికారి కానీ డీఎస్సీపై ఫిర్యాదు చేయలేదని పేర్కొన్నారు. డీఎస్సీపై నాకు కానీ, ఏ అధికారికి గానీ ఒక్క రూపాయి అయినా ఇచ్చినట్లు నిరూపించాలని జగన్ పార్టీలోని నేతలను ఈ సందర్భంగా లోకేశ్ డిమాండ్ చేశారు. లెవన్ టీమ్ కెప్టెన్‌కు దమ్ముంటే నిరూపించాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు లోకేశ్ సూటిగా సవాల్ విసిరారు. జగన్.. ఆయన కుటుంబ చరిత్రను తవ్వి తీయించారన్నారు. రాజారెడ్డి చేసిన అరాచకాలు, బైరైటీస్ గనుల కోసం వాళ్లు ఎంతమందిని హత్య చేశారనేది జనానికి తెలియచేసిన ఘనత వైఎస్ జగన్‌దేనని ఈ సందర్భంగా నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. తాను వైఎస్ జగన్ కాదని.. ఆయన లాగా తన వద్ద గొడ్డలి లేదంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎంను ఉద్దేశించి నారా లోకేశ్ పేర్కొన్నారు.

## దేశానికి ఆదర్శంగా ఫ్యూచర్ సిటీ

మొదటిపేజీ తరువాయి

విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనకు కేంద్రంగా స్కిల్ యూనివర్సిటీ నిలవబోతోందని చెప్పారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయం ద్వారా నగర అభివృద్ధి పనులకు మరింత వేగం చేకూరుతుందని పేర్కొన్నారు. నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించిందని మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. స్కిల్ యూనివర్సిటీ శాశ్వత క్యాంపస్ పనులను తనిఖీ చేశారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని సమీక్షించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అధికారులకు మంత్రులు ఆదేశాలు జారీ చేశారు. ఎఫ్‌సీడీఏ కార్యాలయం, స్కిల్ యూనివర్సిటీ పనులపై మార్గనిర్దేశర చేశారు. నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేయాలని సూచించారు. ఆధునిక మౌలిక వసతులతో ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ఫ్యూచర్ సిటీ దేశానికి తలమానికంగా నిలవడం ఖాయమని మంత్రులు స్పష్టం చేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల సవాల్‌కు కట్టుబడండి

సవాళ్లు చేయడం, పారిపోవడం కాంగ్రెస్ నేతలకు అలవాటేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగదని.. డబుల్ బెడ్‌రూం ఇళ్లు లేని గ్రామాల్లో బీఆర్ఎస్ ఓట్లు అడగకూడదని ఇటీవల కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ స్పందించారు. ఆత్మగౌరవ గృహాలు కట్టిన ఆత్మగౌరవ పార్టీ మాది. స్వరాష్ట్రాన్ని సాధించాం.. స్వగృహ స్వప్నాలను సాకారం చేశాం. డబ్బా ఇళ్లు కాదు.. డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించాం. 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాకే ఓట్లు అడుగుతామని ఛాలెంజ్ చేసిన మంత్రికి మాట నిలబెట్టుకునే దమ్ముందా? శపథం చేయడం కాదు.. చేతనైతే చేసి చూపించాలి. 20 లక్షల గృహ ప్రవేశాలు చేయించాకే.. ఓట్లు అడుగుతాం అనే సవాల్‌కు కట్టుబడి ఉండాలి. హైదరాబాద్ నగరంలో లక్ష డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించిన ఘనత మాది. రూ.70 వేలతో మేం అగ్గిపెట్టె ఇళ్లు కట్టలేదు. మేం కట్టిన ఒక్కో ఇల్లు.. 7 ఇందిరమ్మ ఇళ్లతో సమానం. వీకెండ్‌లో ప్రజలు ఇళ్లు కూల్చి వికృతానందం పొందుతున్నారు. రెండున్నరేళ్లలో నగరంలో కట్టిన ఇళ్లు ఎన్ని?పడగొట్టిన ఇళ్లు ఎన్ని?.. దీనిపై శ్వేతపత్రం ప్రకటించే ధైర్యం ఉందా? మీరెన్ని ప్రగల్భాలు పలికినా, డైవర్షన్ డ్రామాలు ఆడినా 420 హామీల ఎన్నికల మోసాన్ని ఎండగట్టకుండా వదిలిపెట్టం' అని కేటీఆర్ పేర్కొన్నారు.

## పూర్తి కావచ్చిన కాజీపేటలో రైళ్ల తయారీ యూనిట్

### ఇంటర్ సిటీ రైళ్ల తయారీ ఇక్కడే: అశ్వినీ వైష్ణవ్



కాజీపేటలో రైళ్ల తయారీ యూనిట్ పూర్తి కావొచ్చిందని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. త్వరలో అక్కడ ఇంటర్ సిటీ రైళ్ల తయారీ ప్రారంభమవుతుందని చెప్పారు. కాజీపేట రైల్వే తయారీ యూనిట్‌పై అశ్వినీ వైష్ణవ్ కీలక సమీక్ష నిర్వహించారు. రానున్న ఐదేళ్లలో ఈ యూనిట్ 200 ఇంటర్‌సిటీ రైళ్లను తయారు చేస్తుందన్నారు. వీటిని దేశవ్యాప్తంగా స్వల్ప దూర ప్రయాణాల కోసం వినియోగించనున్నట్లు రైల్వే మంత్రి తెలిపారు. కొత్తగా అందుబాటులోకి వచ్చే ఇంటర్ సిటీ రైళ్లు ఆటోమేటిక్ డోర్ క్లోజింగ్, మెరుగైన వెంటిలేషన్‌తో రూపొందుతాయి. ప్రతి రైలులో 20 కోచ్‌లు ఉంటాయి. వీటిలో సురక్షితమైన కోచ్ డిజైన్, ఆధునిక సౌకర్యాలు అమర్చుతాం. ఈ రైళ్లు గంటకు 130 కి.మీ వేగంతో ప్రయాణించేలా రూపొందిస్తాం. వీటిలో రీజనరేటివ్ బ్రేకింగ్ కూడా ఉంటుంది. రైలు బ్రేకులు వేసినప్పుడు అది విద్యుత్ జనరేటర్‌గా మారి, పునరుత్పత్తి అయిన విద్యుత్‌ను తిరిగి గ్రిడ్‌లోకి పంపే అధునాతన పరిజ్ఞానంతో తయారు చేస్తున్నాం అని అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.

## ఎన్టీఆర్ అంటే పేదలకు భరోసా.. రైతుకు నేస్తం

మహిళలకు ఆస్తి హక్కు కల్పించారని.. భవిష్యత్తులో సమర్థ నాయకత్వం ఉండేలా భవిష్యత్తు కార్యాచరణ చేపడుతున్నామని అన్నారు. నిన్నటి మహానాడులో జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు లోకేశ్ ప్రతిపాదించిన 33 శాతం రిజర్వేషన్‌ను మనమే ప్రారంభిద్దామని తెలిపారు. 33 శాతం రిజర్వేషన్లను మహిళలకు కల్పించాలని కేంద్రాన్ని మరోమారు కోరదామని అన్నారు. తెలుగు వెలుగుగా నిలిచిన స్వర్గీయ ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలనేది మన అందరి డిమాండ్ అని చెప్పారు. తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు ఎన్టీఆర్ అని వ్యాఖ్యానించారు. తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ శాశ్వతంగా నిలిచిపోయారని ఉద్ఘాటించారు. సామాన్యుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు. ప్రజల మనస్సుల్లో చిరస్మరణీయ స్థానం సంపాదించారన్నారు. తెలుగు ప్రజల ఐక్యత కోసం పనిచేసిన మహోన్నత నేత ఎన్టీఆర్ అని ఉద్ఘాటించారు. భారత రాజకీయ చరిత్రలో ఆయన సేవలు విశిష్టం, అపూర్వమని చెప్పుకొచ్చారు. తెలుగు ప్రజల మనోభావాలను గుర్తించి ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలని మహానాడు ఏకగ్రీవంగా తీర్మానిస్తోందని తెలిపారు. ఇది మనందరి ఆకాంక్ష, ప్రతీ తెలుగువారి కోరిక అని చెప్పారు. దేశరాజకీయాల్లో పెనుమార్పులకు నాంది పలికిన మహోన్నత నాయకుడికి భారతరత్న ఇవ్వాలని కేంద్రప్రభుత్వాన్ని సీఎం చంద్రబాబు కోరారు.ఎన్టీఆర్ అంటే అన్నివర్గాలు ప్రేమించే నాయకుడని ప్రశంసించారు. సాధారణ ఉద్యోగిగా మొదలై, సినిమా స్టార్‌గా ఎదిగి, ప్రజల కోసం పార్టీ పెట్టి సీఎంగా ఎదగడం ఎన్టీఆర్‌కే సాధ్యమని కీర్తించారు. ఆత్మగౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని ఎన్టీఆర్ ఎప్పుడూ వీడలేదని తెలిపారు. 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు' అనేదే

ఎన్టీఆర్ సిద్దాంతమని పేర్కొన్నారు. తెలుగు జాతి ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ శాశ్వతంగా నిలిచిపోతారని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ జయంతి తెలుగువారందరికీ పండుగ రోజు అని తెలిపారు. సాధారణ ఉద్యోగిగా జీవితాన్ని ప్రారంభించి సినీ జీవితంతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ఎదిగారని ప్రశంసించారు. ఎన్టీఆర్ మళ్లీ పుడితే తప్ప ఆయన క్రమశిక్షణ, ఆయన ఖ్యాతి మరెవరికీ సాధ్యం కాదని అన్నారు. ఆయన ఎక్కడ ఉన్నా తెలుగువారి ఆత్మగౌరవం కోసమే జీవించారని తెలిపారు. రైతుబిడ్డ నుంచి సినిమాల్లో శ్రీరామ, శ్రీకృష్ణ పాత్రల వరకూ, టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రిగా ఆయన చరిత్ర సృష్టించారని ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ పేరు తలుచుకుంటేనే పట్టుదల, ఆత్మవిశ్వాసం వస్తుందని చెప్పారు. ఆయన పేరు తలచుకుని సంకల్పం చేస్తే చాలు దానికి తిరుగు ఉండదన్నారు. దేశ రాజకీయాల్లో ఆయన లాంటి నాయకుడు మరొకరు లేరని.. ఆయన మొదట సబ్‌రిజిస్ట్రార్‌గా ఉద్యోగంలో చేరారని ప్రస్తావించారు. నీతి నిజాయితీతో ఆయన సినిమాల్లోకి వచ్చారని.. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే ముఖ్యమంత్రి అయ్యారని వ్యాఖ్యానించారు. ప్రాంతీయ పార్టీ అయిన తెలుగుదేశం దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించిందని.. కేంద్రంలో ప్రభుత్వాల ఏర్పాటులో ముఖ్యపాత్ర పోషించిందని సీఎం చంద్రబాబు తెలిపారు.

## ఎన్టీఆర్‌ది చెరిగిపోని సంతకం

మొదటిపేజీ తరువాయి

ఎన్ని తరాలు మారినా మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు ప్రభావం చరిత్రలో ఎప్పటికీ చెరిగిపోదని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా చిరంజీవి ఘన నివాళులు అర్పించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'ఎన్ని తరాలు మారినా ఆ తారక రాముని ప్రభావం చరిత్రలో ఎప్పటికీ చెరిగిపోదు'.. తెరపై అనేక పాత్రలను సజీవంగా ఆవిష్కరించిన మహానటుడిగా.. ప్రజా జీవితంలో తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా.. అందరి హృదయాల్లో శాశ్వత స్థానాన్ని సంపాదించిన నందమూరి తారక రామారావు చిరస్మరణీయులు. ఇటీవల ఎన్టీఆర్ జాతీయ పురస్కారం నాకు లభించడం కూడా ఎంతో ప్రత్యేకమైన గౌరవంగా భావిస్తున్నాను. అది ఆయనపై నాకు ఉన్న గౌరవానికి మరింత విలువైన గుర్తింపుగా నిలిచిపోతుంది. ఆ మహనీయుని జయంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ..' అని రాసుకొచ్చారు.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

మొదటిపేజీ తరువాయి

గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, గురువారం ఉదయం హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,56,060గా ఉంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే రూ.2230 మేర తగ్గింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,43,050గా ఉంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే రూ.2050 మేర తగ్గింది. రోవైపు వెండి ధరలు కూడా భారీ తగ్గుదల నమోదు చేశాయి. వెండి కిలోకు పదివేల రూపాయల మేర తగ్గింది. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడలో కిలో వెండి ధర రూ.2,85,000గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో ప్రస్తుతం కిలో వెండి ధర రూ.2,75,000గా ఉంది. అలాగే చెన్నైలో కిలో వెండి ధర రూ.2,85,000గా, బెంగళూరులో రూ.2,75,000గా ఉంది.

## జగన్.. ఈసారి మీకు ఆ ఛాన్స్ ఇవ్వం:

మొదటిపేజీ తరువాయి

అమరావతి: జగన్ హయాంలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. గత ప్రభుత్వ నిర్వాకంతో ఉన్నవాటినీ వెళ్లగొట్టారని విమర్శించారు. తెదేపా మహానాడులో ఆయన మాట్లాడారు.

"వైకాపా హయాంలో అన్న క్యాంటీన్లు తొలగించారు. పేదలు రూ.5కే కడుపునిండా తినే పథకాన్ని ఎత్తివేయొద్దని శాసనసభలో కోరినా వినిపించుకోలేదు. ఏ రాష్ట్రానికైనా పరిశ్రమల ద్వారానే ఆదాయం వస్తుంది. ఆ ఆదాయాన్ని పేదల సంక్షేమానికి ఖర్చు చేయొచ్చు. రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్ సీఎం చంద్రబాబు. 24 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో రూ.24లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. అమరావతి నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. పోలవరం ప్రాజెక్టును గాడిన పెట్టాం. ప్రజలు, ప్రాంతాల మధ్య జగన్ తగవులు పెట్టి 3 రాజధానులన్నారు. మూడు ప్రాంతాల్లోనూ వైకాపాకు ప్రజలు కర్రుకాల్చి వాతపెట్టారు.

2014-19 మధ్య తెదేపా అధికారంలో ఉండగా జరిగిన అభివృద్ధి, సంక్షేమం గతంలో ఎప్పుడూ జరగలేదు. కానీ మనం చేసింది చెప్పుకోలేదు. వైకాపా అబద్ధాలను ప్రజలు నమ్మడంతో 2019లో మనకు నష్టం జరిగింది. జగన్.. ఈసారి మీకు ఆ ఛాన్స్ ఇవ్వం. చేసిన పనులు ప్రజలకు చెప్పి.. వారిని చైతన్యపరిచి ఈ రాష్ట్రంలో వైకాపాను పాతాళానికి పాతిపెడతాం" అని అచ్చెన్నాయుడు అన్నారు.

# కొనుగోళ్ల ప్రక్రియ ముగిసే వరకూ ఇదే చొరవతో పని చేయాలి

- జిల్లాలో వేగవంతంగా ధాన్యం కొనుగోళ్లు
- తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందకుండా అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్



రాజన్న సిరిసిల్ల, మే -28 ప్రజా దివాస్

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ తుది దశకు చేరుకుందని, ఈ ప్రక్రియ పూర్తి స్థాయిలో ముగిసే వరకూ అధికారులు ఇదే చొరవతో పని చేస్తూ రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ధాన్యం సేకరణ, తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందకుండా క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించడం, అన్ లోడింగ్ వేగవంతం చేయడం కోసం కొనుగోలు కేంద్రాల వద్ద నుండి అపరల్ పార్క్ కు హమాలీలను తరలించడం, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ, తదితర అంశాలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, రవాణా, తదితర శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ గురువారం ఉదయం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో నిన్నటివరకు 2 లక్షల 23 వేల 709 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని కలెక్టర్ వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు అప్రమత్తంగా ఉండేలా చూడాలని, వర్షం కారణంగా ధాన్యం తడిస్తే రైతులు ఆందోళన చెందకుండా అధికారులు అవగాహన కల్పించి, ధాన్యం కొనుగోలు చేస్తామనే భరోసా క్షేత్ర స్థాయిలో కల్పించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలు, మిల్లుల వారీగా ధాన్యం సేకరణ, అన్ లోడింగ్ పై ఆరా తీసి, ప్రక్రియ వేగవంతంగా సజావుగా పూర్తయ్యేవరకు అధికారులు ఇదే చొరవతో పని చేయాలని, రాబోయే వారం రోజుల్లోగా కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి చేసేలా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఉన్న హమాలీలను ధాన్యం అన్ లోడింగ్ వేగవంతం చేయడం కోసం అపరల్ పార్క్ కు తరలించాలని, తద్వారా వాహనాలు తొందరగా అన్ లోడింగ్ జరిగి అవసరమైన కేంద్రాలకు వాహనాలను పంపడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి ఎప్పటికప్పుడు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేసేలా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేయాలని అధికారులకు సూచించారు. వాహనాల కొరత లేకుండా సరైన పర్యవేక్షణ చేయాలని, సంబంధిత ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు సరిపడా వాహనాలు సమకూర్చేలా చూడాలని ఆదేశించారు. మిల్లర్లు వారికి కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం అన్ లోడింగ్ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

# తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందవద్దు

- వర్షానికి తడిసిన 10 మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లుకు తరలింపు
- అధికార యంత్రాంగం ముమ్మర చర్యలు





రాజన్న సిరిసిల్ల, మే -28 ప్రజా దివాస్

తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని అధికార యంత్రాంగం భరోసా ఇస్తుంది. అకాల వర్షాలకు తడిసిన వెంటనే ధాన్యం రైస్ మిల్లుకు తరలించి రైతాంగానికి భరోసా ఇచ్చింది.

జిల్లాలో అకాల వర్షం కురిసి ముస్తాబాద్ మండలం పోతుగల్ లోని ఐకేపీ కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడిసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా అధికార యంత్రాంగం వెంటనే స్పందించింది. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచనతో ఐకేపీ, పౌర సరఫరాల శాఖ అధికారులు కొనుగోలు కేంద్రానికి చేరుకొని దాదాపు 10 మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యాన్ని వెంటనే నామాపూర్ గ్రామంలోని బాలాజీ రైస్ ఇండస్ట్రీస్ కు తరలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు చేసి భరోసా కల్పించారు. జిల్లాలో నిన్నటివరకు 2 లక్షల 23 వేల 709 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు అప్రమత్తంగా ఉండేలా సూచనలు చేస్తున్నామని, వర్షం కారణంగా ధాన్యం తడిస్తే రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. ధాన్యం కొనుగోలు చేస్తామని అధికారులు స్పష్టం చేశారు.

# రుద్రంగిలో ఘనంగా బక్రీద్ వేడుకలు

రుద్రంగి మండలం / ప్రజాదివాస్ మే 28

త్యాగానికి, భక్తి విశ్వాసాలకు ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగ వేడుకలను రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలోని ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరుపుకున్నారు. పండగ పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ముస్లింలు ఉదయాన్నే స్థానిక మసీదు వద్దకు చేరుకున్నారు. అక్కడ అందరూ ఒకరినొకరు కలుసుకుని, అక్కడి నుండి భారీ సంఖ్యలో ఈద్గా మైదానానికి చేరుకున్నారు. ఈద్గా వద్ద ముస్లిం సోదరులంతా కలిసి ప్రత్యేక నమాజ్ మరియు ప్రార్థనలు నిర్వహించారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో విలసిల్లాలని, ఆ అల్లా దీవెనలు అందరిపై ఉండాలని ఈ సందర్భంగా ప్రత్యేకంగా వేడుకున్నారు.నమాజ్ పూర్తి అయిన అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు ఆలింగనం (ఆలాయి బలాయ్) చేసుకుంటూ, అత్యంత ప్రేమపూర్వకంగా 'ఈద్ ముబారక్' అంటూ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ (జ×) రవీందర్, సబ్ ఇన్స్పెక్టర్ (౹ా×) మోతీరామ్ ముస్లిం సోదరులను కలిసి ప్రత్యేకంగా బక్రీద్ శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ.. మండలంలో బక్రీద్ పండుగ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పూర్తి శాంతిభద్రతల నడుమ, ప్రశాంతమైన వాతావరణంలో సంతోషంగా జరుపుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. శాంతియుత వాతావరణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహ్మద్ సదుల్లా మాట్లాడుతూ.. రుద్రంగి మండల వ్యాప్తంగా బక్రీద్ వేడుకలు ఈద్గా సాక్షిగా అత్యంత వైభవంగా జరిగాయని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం పవిత్ర రంజాన్ పండుగ ముగిసిన రెండు నెలల తర్వాత ఈ



బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని ఆయన వివరించారు. ఈ పండుగ మానవాళికి త్యాగ నిరతిని, దైవ భక్తిని చాటిచెబుతుందని, ఆ అల్లా కరుణాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సంతోషకరమైన జీవితాన్ని గడపాలని తాము ప్రార్థించినట్లు మహ్మద్ సదుల్లా తెలిపారు. ఈ వేడుకల్లో మండల ముస్లిం పెద్దలు, యువకులు మరియు చిన్నారలు పెద్ద సంఖ్యలో పాల్గొని పండగ ఆనందాన్ని పంచుకున్నారు.

# వీఓఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి: సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు గురిజాల శ్రీధర్ డిమాండ్

- బోయినపల్లిలో 10వ రోజుకు చేరిన వీఓఏల సమ్మె.. సీపీఎం మద్దతు

బోయినపల్లి మండలం / ప్రజాదివాస్ మే 28

గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ల (ఎ ౹ా ౹ూా) న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీపీఎం పార్టీ డిమాండ్ చేసింది. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో గత పది రోజులుగా వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మెకు సీపీఎం పార్టీ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా సమ్మె శిబిరాన్ని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు గురిజాల శ్రీధర్ సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ.. రాత్రింబవళ్లు శ్రమిస్తున్న వీఓఏల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలన్నారు. వీఓఏలకు కనీస వేతనం 20,000 రూపాయలు చెల్లించాలని, వారిని సెర్ప్ (౹ా జు = ౢా) ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ (ౢ =) పాలసీని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వీఓఏలకు సీసీలుగా పదోన్నతి కల్పించడంతో పాటు, రూ. 20 లక్షల సాధారణ మరియు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలన్నారు. విధులను సజావుగా నిర్వహించేందుకు ట్యాబ్, నెట్ సౌకర్యం కల్పించాలని, వివాదాస్పద 58 జీవోను తక్షణమే సవరించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. గ్రేడింగ్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని, వారి వేతనాలను నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తూ పని భారాన్ని తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఓఏల ప్రతినిధులు మంత్రి మణెమ్మ, కొనుగటి భాగ్యలక్ష్మి, గుండెల్లి వరలక్ష్మి, మార మహేందర్, చంద్రగిరి మల్లేశ్వరి, అక్కనపెల్లి కాంతవ్వ, మల్లారపు జయసుధ, బొంగాని జ్యోతి, వంచ మమత, నర్సింగోజు కళావతి, పెరుక అనిత, కట్ట అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్ లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

ముస్తాబాద్ /మే 28 ప్రజా దివాస్



ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఏళ్ళ బాల్రెడ్డి ఆధ్వర్యంలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పక్క ప్రణాళికతో సీఎంఆర్ఎఫ్ నిధులను పేద మధ్యతరగతి ప్రజలకు అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతుంది ఈరోజు మండలానికి 04 సిఎంఆర్ఎఫ్ చెక్కులు వచ్చాయి దీని ద్వారా 1 లక్ష 50వేల రూపాయల విలువగల చెక్కుల ను పేద మధ్యతరగతి వారు లబ్ధి పొందారు అన్నారు ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆత్మ కమిటీ చేర్మెన్ కొండం రాజిరెడ్డి,పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు అన్నం శ్రీధర్ మిడిదొడ్డి భాను,రంజాని నరేష్,తలారి నర్సయ్య శీల ప్రశాంత్,గోవర్ధన్ నాయక్ మామిడ్ల అంజయ్య పుల్లూరి రవి బండారి సాయి తదితరులు పాల్గొన్నారు

# సేకరించిన ధాన్యం ఎప్పటికప్పుడు తరలించాలి: అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

- ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు సరిపడా వాహనాలు అందుబాటులో ఉంచాలి
- వేములవాడ రూరల్, బోయినిపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ

వేములవాడ రూరల్, బోయినిపల్లి, మే - 28 ప్రజా దివాస్





రైతుల నుంచి సేకరించిన ధాన్యం ఎప్పటికప్పుడు మిల్లులు, గోదాములకు తరలించేలా చర్యలు తీసుకోవాలని, సంబంధిత ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు ధాన్యం తరలించేందుకు సరిపడా వాహనాలు సమకూర్చాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. గురువారం వేములవాడ రూరల్ మండలం వట్టెంల, ఫాజుల్ నగర్, బోయినిపల్లి మండల కేంద్రం, కోరెం, బూరుగుపల్లి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించి ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని త్వరగా తూకం వేసి తరలించాలని, రైతులకు క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. వర్షం కారణంగా తడిసిన ధాన్యం విషయంలో రైతులు అధైర్యపడకుండా ధాన్యం సేకరిస్తామని భరోసా కల్పించాలని సూచించారు. రైతులు ఆందోళన చెందకుండా అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. తూకం వేసిన ధాన్యం లోడింగ్ చేయడం కోసం హమాలీల సంఖ్య పెంచుకుని కొనుగోళ్ల ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు.

# ఫిర్ మహమ్మద్ నివాసంలో బక్రీద్ వేడుకలు.. స్వయంగా వెళ్లి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

- త్యాగానికి, సోదరభావానికి ప్రతీక బక్రీద్
- కోఆప్షన్ సభ్యుడు ఫిర్ మహమ్మద్‌కు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నేతలు

వేములవాడ / ప్రజాదివాస్ మే 28



త్యాగానికి, భక్తికి నిదర్శనమైన పవిత్ర బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, కౌన్సిలర్లు, మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఆయన మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు, మైనార్టీ నాయకుడు ఫిర్ మహమ్మద్ నివాసానికి స్వయంగా వెళ్లారు. ఈ సందర్భంగా ఫిర్ మహమ్మద్‌కు శాలువా కప్పి, బక్రీద్ పండుగ శుభాకాంక్షలను పంచుకున్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, బక్రీద్ పండుగ కేవలం వేడుక మాత్రమే కాదని, అది నిరుపమానమైన త్యాగానికి, దైవభక్తికి, మరియు కరుణకు నిలువెత్తు రూపమని కొనియాడారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సమానత్వంతో, సోదరభావంతో మెలగాలనే గొప్ప సందేశాన్ని ఈ పండుగ మనకు అందిస్తుందని చెప్పారు. దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ క్షేత్రం మతసామరస్యానికి నిలువెత్తు సాక్ష్యమని, ఇక్కడ హిందూ, ముస్లిం సోదరులు ఎల్లప్పుడూ ఒకరి పండుగలను మరొకరు గౌరవించుకుంటూ ఎంతో కలిసికట్టుగా జీవిస్తున్నారని చైర్మన్ పేర్కొన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని ముస్లిం సోదరులందరికీ అల్లాహ్ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, ప్రతి ఇంటా ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. పట్టణ అభివృద్ధిలో మైనార్టీ సోదరుల పాత్ర ఎంతో కీలకమైనదని, అందరి సహకారంతో వేములవాడను మరింత ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా చైర్మన్ స్పష్టం చేశారు. తమ నివాసానికి స్వయంగా వచ్చి శుభాకాంక్షలు తెలిపినందుకు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజుకు, కౌన్సిలర్లకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కోఆప్షన్ సభ్యుడు ఫిర్ మహమ్మద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల జిల్లాలో విషాదం.. పొలంలో వరి కొయ్యల మంటల్లో చిక్కుకుని రైతు మృతి!



ఇల్లంతకుంట మండలం/ప్రజాదివాస్ మే 28

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం తాళ్లపల్లి గ్రామంలో గురువారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. పొలంలో పంట వ్యర్థాలను తగులబెట్టే క్రమంలో ప్రమాదవశాత్తు ఓ వృద్ధ రైతు మంటల్లో చిక్కుకుని ప్రాణాలు కోల్పోయాడు. స్థానికులు మరియు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తాళ్లపల్లి గ్రామానికి చెందిన రైతు నారాయణ (60) తన పొలంలో కోత కోసిన తర్వాత మిగిలిపోయిన వరి కొయ్యలకు (పంట వ్యర్థాలకు) నిప్పు పెట్టాడు. అయితే, ప్రస్తుతం ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం, తోడుగా గాలి బలంగా వీచడంతో మంటలు ఒక్కసారిగా పెద్ద ఎత్తున ఎగిసిపడ్డాయి. క్షణాల వ్యవధిలోనే పొలమంతా దట్టమైన పొగ, మంటలు అలుముకున్నాయి. ప్రమాదాన్ని గమనించి తప్పించుకునే లోపే నారాయణ ఆ దట్టమైన పొగ, మంటల మధ్య చిక్కుకుపోయాడు. పొగ కారణంగా ఊపిరాడకపోవడంతో పాటు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు.పంట వ్యర్థాలను, వరి కొయ్యలను తగులబెట్టవద్దని వ్యవసాయ అధికారులు పదే పదే హెచ్చరిస్తున్నప్పటికీ, నిబంధనలను బేఖాతరు చేయడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని తెలుస్తోంది. పంట వ్యర్థాల దహనం వల్ల భూసారం దెబ్బతినడమే కాకుండా పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతుందని, ఇలాంటి వేసవి కాలంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అధికారులు సూచిస్తున్నారు. రైతులు అప్రమత్తంగా ఉండాలని, పొలాల్లో నిప్పు పెట్టే అలవాటును మానుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. నారాయణ మృతితో తాళ్లపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# కాట్రావులపల్లిలో ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు

ప్రజాదివాస్

జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ డాక్టర్ నందమూరి తారకరామారావు 103వ జయంతి వేడుకలను గ్రామ టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాట్రావులపల్లి టీడీపీ అధ్యక్షుడు ముసిరెడ్డి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముసిరెడ్డి నాగేశ్వరరావు మాట్లాడుతూ, "పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం టీడీపీని స్థాపించి అతి తక్కువ కాలంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టిన యుగపురుషుడు ఎన్టీఆర్. సామాన్యుడికి రాజకీయ అవకాశాలు కల్పించడం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు వంటి చరిత్రాత్మక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఆయన ఆశయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ నాయకత్వంలో మనమంతా ముందుకు తీసుకెళ్లాలి" అని పిలుపునిచ్చారు. అనంతరం జగ్గంపేట క్షత్రియ పరిషత్‌లో జరుగుతున్న డిజిటల్ మహానాడుకు భారీ బైక్ ర్యాలీగా నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలోసుంకర సీతారామయ్య, కంటే రామారావు, బిక్కిన బాబి, ఏలేటి సత్తిబాబు, వేలేటి ప్రసాద్, శివకోటి బాబ్జి, మారిన శ్రీను, మారిన చిన్న, పేన్నాడ నారాయణరావు,పెన్నాడ ప్రసాద్, కొప్పిరెడ్డి శ్రీను,నూనే రామకృష్ణ, కంటే దొరబాబు, రొయ్య రాంబాబు, లంక సత్తిబాబు, రాయి శ్రీను,బుర్ర చిట్టిబాబు, కంకుపాటి రాజు, పుల్ల చక్కరావు, మిరియాల బుజ్జి, యర్రంశెట్టి రాజు,వెన్న రాంబాబు, పప్పు గణేష్, సూరిమిల్లి సత్తిబాబు,



పోలినాటి యజ్ఞశాస్త్రి మింగి చంద్రరావు, నేతి వెంకటరాయుడు, కారిచర్ల సత్తిబాబు, మద్దూరి శ్రీను, కందుల శ్రీను, షేక్ మొగలావళి, రాయుడు శివ బాబు, రాయుడు శ్రీనివాస్, సప్ప దొరబాబు, కుప్పాల కాశి, సప్ప శ్రీను, కానేటి ప్రసాద్, జ్యోతుల రామకృష్ణ, చవాకుల జీయన్న, జోగాడ భీముడు, పోతుల త్రిమూర్తులు, రాజాబత్తుల లక్ష్మీనారాయణ, పోతుల అబ్బాయి, మూతిన అబ్బు, కర్రీ బాబ్జి, కూచిపూడి నాగేష్, చవాకు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆద్యుడు ఎన్టీఆర్

- కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు

ప్రజాదివాస్

తెలుగుదేశం పార్టీ మహానాడు 2026 రెండో రోజు సందర్భంగా గండేపల్లి మండలంలో డిజిటల్ మహానాడు కార్యక్రమం ఘనంగా జరిగింది. రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, గండేపల్లి మండల టీడీపీ అధ్యక్షులు పోతుల మోహనరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**కార్యక్రమ వివరాలు:**

- ఉప్పలపాడు క్లస్టర్: జడ్ రాగంపేట పరిణయ ఫంక్షన్ హాల్‌లో క్లస్టర్ ఇంచార్జ్ అడబాల భాస్కరరావు ఆధ్వర్యంలో నిర్వహణ.- కే నాయకంపల్లి క్లస్టర్: జగ్గంపేట మండలం కాట్రావులపల్లి సాయి అలేఖ్య ఫంక్షన్ హాల్‌లో క్లస్టర్ ఇంచార్జ్ పాలకుర్తి ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహణ.పోతుల మోహనరావు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎన్టీఆర్‌కు





ఇష్టమైన మాంసాహార విందును హాజరైన ప్రతినిధులందరికీ స్వయంగా దగ్గరుండి వడ్డించారు. పోతుల మోహనరావు ప్రసంగ ముఖ్యాంశాలు: 1. ఎన్టీఆర్ స్ఫూర్తి: అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆద్యుడు నందమూరి తారక రామారావు. 'కూడు, గుడ్డ, నీడ' నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించారు. 2. చంద్రబాబు నాయకత్వం: 44 సంవత్సరాలుగా పార్టీని విజయవంతంగా ముందుకు నడిపిస్తున్న జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు. 3. యువగళం ప్రభావం: నారా లోకేష్ యువగళం పాదయాత్రతో యువతలో నూతన స్ఫూర్తి రగిలించారు. 4. జగ్గంపేట అభివృద్ధి: ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దాదాపు 200 కోట్ల రూపాయలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారు. 5. జిల్లా పార్టీ బలోపేతం: కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ నాయకత్వంలో జిల్లాలో పార్టీ మరింత బలీయ శక్తిగా ఎదుగుతోంది. ఈ కార్యక్రమంలో గండేపల్లి మండలం వైస్ ఎంపీపీ కుంచే రాజా, యర్రంశెట్టి బాబ్జి, కురుకూరి వీర వెంకట చౌదరి, దిడ్డి చిన్న శ్రీను, కుంచే రామకృష్ణ, యల్లమిల్లి సీఎం, పెనుమర్తి భాస్కరరావు, ఉండవల్లి చందు, బోండా శ్రీను బాబు, బిక్కిన వెంకట్రావు మండల, క్లస్టర్, యూనిట్, బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పె ఈడీ దాడులు అప్రాజస్వామికి చర్య సిపిఎం

ప్రజాదివాస్

పది సంవత్సరాలు దేశంలోనే ఆదర్శవంతంగా కేరళ ను పరిపాలించిన ముఖ్యమంత్రి నివాసాలపై ఈడీ దాడులు ఖండించండి ,కేరళ మాజీ ముఖ్యమంత్రి మరియుఆయన కుటుంబ సభ్యుల ఇళ్లపై ఈడీ దాడులు అప్రజాస్వామిక చర్యని సిపిఎం పార్టీ మైలవరం మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్ అన్నారు, బుధవారం కేరళలో సిపిఎం సీనియర్ నాయకులు మాజీ ముఖ్యమంత్రి ఆయన కుటుంబ సభ్యుల నివాసాలపై ఈడి దాడులను సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, పది సంవత్సరాలు పాటు దేశంలోనే మొదటి స్థానంలో విద్యలో ,వైద్యంలో అనేక సేవలలో రాష్ట్రాన్ని ముందుండి నడిపించిన ఆదర్శవంతమైన నాయకుడిపై ఈ రకమైన దాడులు చేయటం యావత్తు ప్రజానీకం ఖండించాల్సిన చర్యని అన్నారు, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కేరళలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కుమ్మక్కై సిపిఎం పార్టీని బలహీనపరిచేందుకు రాజకీయంగా ఎదుర్కోలేక నేటి వరకు చిన్న అవినీతి మరకలేని సిపిఎం నేతలపై ఈ రకమైన దాడులు చేసి అబాసు పాలు చేసేందుకు కుట్రపూరితంగా ఈ దాడులు జరుగుతున్నాయని అన్నారు, ఇటువంటి కుట్రలను సిపిఎం చూస్తూ ఊరుకోదని ఆకాశం పై ఉమ్మేస్తే మొహాన పడినట్లు సిపిఎం విజయన్ పై విడి దాడులు ప్రభుత్వ అవినీతి నిరోధక సంస్థలకు చెడ్డ పేరుగా తప్ప మరొకటి లేదన్నారు, బిజెపి మంత్రులు ముఖ్యమంత్రులు ఇళ్లలో సోదాలు చేసే దమ్ముంటే చేయాలని సవాల్ చేశారు, ఏపీలో బిజెపి నాయకులు ఎంపీలు, కోట్ల కుంభకోణాల్లో ఉన్నారని ,వాళ్లపై ఈడి సోదాలు చేయాలని, అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న బిజెపి ముఖ్యమంత్రులు వారి పొత్తులో ఉన్న ముఖ్యమంత్రులు వారిపై వీడి సోదాలు




చేయాలని డిమాండ్ చేశారు నీతి నిజాయితీకి మారుపేరైన సిపిఎం నేతలపై ఈ రకమైన దాడులను సిపిఎం పార్టీ ఖండిస్తుందని, ఇది కొనసాగితే సిపిఎం పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఆర్ సుబ్బారావు, ఆర్ రమేష్, ఎస్ ఇసాక్, ఎస్ పౌలు, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు తిరుపతిరావు, విద్యార్థి సంఘ నాయకులు కొండిశెట్టి సురేష్, వివేక్, తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పిఏ ప్రసాద్ కు యువనేత నారా లోకేష్ జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాదివాస్

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న మహానాడు వేడుకల్లో జగ్గంపేట శాసనసభ్యులు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ వ్యక్తిగత కార్యదర్శి పిఏ ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా జాతీయ తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి, యువనేత నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నారా లోకేష్ తో మాట్లాడిన ప్రసాద్, మహనీయుడు ఎన్టీఆర్ పుట్టినరోజు అయిన మే 28 నా పుట్టినరోజు. గత 35 సంవత్సరాలుగా మహానాడు వేదికగానే నా పుట్టినరోజు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది అని అన్నారు. లోకేష్ స్పందిస్తూ ప్రసాద్ ను పార్టీలో చాలా సీనియర్ అంటూ అభినందించారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ కు పిఏ ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు,మే 28 ఎన్టీఆర్ జయంతి రోజే ప్రసాద్ పుట్టినరోజు 35 ఏళ్ల ఆనవాయితీ మహానాడు వేదికగానే ప్రతి పుట్టినరోజు వేడుక లోకేష్ ప్రశంస ప్రసాద్ చాలా సీనియర్ అంటూ కితాబు



ప్రజా దివాస్ తెలుగు దినపత్రిక
శుక్రవారం 29-05-2026

# కొనుగోళ్ల ప్రక్రియ ముగిసే వరకూ ఇదే చొరవతో పని చేయాలి

- జిల్లాలో వేగవంతంగా ధాన్యం కొనుగోళ్లు
- తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందకుండా అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్

ప్రజాదివాస్

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ తుది దశకు చేరుకుందని, ఈ ప్రక్రియ పూర్తి స్థాయిలో ముగిసే వరకూ అధికారులు ఇదే చొరవతో పని చేస్తూ రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ధాన్యం సేకరణ, తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందకుండా క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించడం, అన్ లోడింగ్ వేగవంతం చేయడం కోసం కొనుగోలు కేంద్రాల వద్ద నుండి అపరల్ పార్క్ కు హమాలీలను తరలించడం, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ, తదితర అంశాలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, రవాణా, తదితర శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ గురువారం ఉదయం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో నిన్నటివరకు 2 లక్షల 23 వేల 709 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని కలెక్టర్ వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు అప్రమత్తంగా ఉండేలా చూడాలని, వర్షం కారణంగా ధాన్యం తడిస్తే రైతులు ఆందోళన చెందకుండా అధికారులు అవగాహన కల్పించి, ధాన్యం కొనుగోలు చేస్తామనే భరోసా క్షేత్ర స్థాయిలో కల్పించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలు, మిల్లుల వారీగా ధాన్యం సేకరణ, అన్ లోడింగ్ పై ఆరా తీసి, ప్రక్రియ వేగవంతంగా సజావుగా పూర్తయ్యేవరకు అధికారులు ఇదే చొరవతో పని చేయాలని, రాబోయే వారం రోజుల్లోగా కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి చేసేలా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఉన్న హమాలీలను ధాన్యం అన్ లోడింగ్ వేగవంతం చేయడం కోసం అపరల్ పార్క్ కు



తరలించాలని, తద్వారా వాహనాలు తొందరగా అన్ లోడింగ్ జరిగి అవసరమైన కేంద్రాలకు వాహనాలను పంపడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి ఎప్పటికప్పుడు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేసేలా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేయాలని అధికారులకు సూచించారు. వాహనాల కొరత లేకుండా సరైన పర్యవేక్షణ చేయాలని, సంబంధిత ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు సరిపడా వాహనాలు సమకూర్చేలా చూడాలని ఆదేశించారు. మిల్లర్లు వారికి కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం అన్ లోడింగ్ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో

కాలువ మరమ్మత్తు పనులను ప్రారంభించిన సర్పంచ్ మాధరి శ్రీనివాస్

ప్రజాదివాస్



మాదాపూర్ గ్రామంలోని డి9 ా1 కెనాల్ లో పేరుకుపోయిన చెత్తాచెదారం మరియు పూడిక మట్టి తీతను తీసి గ్రామ రైతులకు సాగు నీటి సౌకర్యం మెరుగుపడే విధంగా పనులను చేపట్టాలని మాదాపూర్ గ్రామ సర్పంచ్ మాదరి శ్రీనివాస్ పేర్కొన్నారు గురువారం రోజున ఐ9 1ా కెనాల్ వద్ద పనులను ప్రారంభించారు. కూలీలు కొలతల ప్రకారం నిర్వహించి అత్యధిక వేతనం పొందాలని సూచించారు పని జరిగే ప్రదేశంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సీనియర్ మీటుకు కు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కళ్లెం అనిత మరియు అధిక సంఖ్యలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# సిపిఎం పై కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

- కేరళంలో మాజీ ముఖ్యమంత్రి పినరై విజయన్ ఇంటిపై ఈడి దాడులను ఖండించండి
- సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్
- CPM చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు
- CPM చేర్యాల మండల,ఉ పట్టణ కమిటీల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన


ప్రజాదివాస్

కేరళం రాష్ట్రాన్ని అత్యంత పారదర్శకంగా నిజాయితీగా రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పరిపాలించిన కేరళ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి సిపిఎం పొలిటి బ్యూరో సభ్యులు పినరై విజయన్ అద్దెకుంటున్న ఇంటిపై కేంద్ర ప్రభుత్వ (ఏజెంట్లు) దర్యాప్తు సంస్థలు ఐన ఈడి ఐటీ సోదాలు చేపించడం అత్యంత హేయమైనా చర్య



అని సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ జూవీ చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు అన్నారు. జూవీ చేర్యాల మండల ఉపట్టణ కమిటీల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనకార్యక్రమం చేయడం జరిగింది, అనంతరం అరుణ్, నాగరాజు లు మాట్లాడుతు, కేరళ మాజీ సీఎం పీనరయ్ విజయన్ నివాసంపై ఈడి జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు, ఇది ఒక అగ్రసేని ప్రతిపక్ష నాయకుడి పై కేంద్ర ప్రభుత్వం జరిపిన కక్షిపూరితమైన దాడి అని విమర్శించారు, కేంద్ర ప్రభుత్వం రాజకీయ సవాలను ఎదుర్కోలేకే ఇలాంటి కుయుక్తులు పన్నుతుందని వారు అన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రతిపక్షాలపై కేంద్ర ప్రభుత్వం దాడులు తీవ్రతరం చేసిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకులపై నేరుగా దాడులు జరుగుతూ ఉండటం పట్ల వారు ఆందోళన వ్యక్తం చేశారు, ప్రతిపక్షాలను ప్రశ్నించే మీడియాను సహించలేని స్థితిలో కేంద్ర ప్రభుత్వం ఉందని,నిత్యం ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించే సిపిఎం పై కక్ష ధోరణి మానుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు, పినరై విజయన్ ఇంటిపై దాడులను ప్రజా స్వామిక వాదులు, వామపక్ష ప్రజాతంత్ర వాదులు, ప్రజలు, మేధావులు, సబ్బండ వర్గాల ప్రజలు ఖండించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అముదాల నర్సిరెడ్డి, ముస్త్యాల ప్రభాకర్, ఇప్పకాయల శోభ, పోలోజు శ్రీహరి,రాళ్లబండి భాస్కర్, బోయినీ మల్లేశం, బొంగోని భాస్కర్, తుప్పతి రాజు, నంగి మైస్సయ్య, బియ్య సిద్ధులు, కాటం రాములు తదితరులు పాల్గొన్నారు.

# రాంసాగర్ గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుని కుమార్తె వివాహ వేడుక ఘనంగా నిర్వహణ!



ప్రజాదివాస్

కొమురవెల్లి మండల కేంద్రంలోని పద్మశ్రీ గార్డెన్స్‌లో కొమురవెల్లి మండలం రాంసాగర్ గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు నీల బిక్షపతి నీల వసంత దంపతుల ఏకైక కుమార్తె తులసి వివాహ వేడుక, గజ్వేల్ మండలం, పెద్ద ఆరేపల్లి వాస్తవ్యులు కాశమైన రాజవ్వ అంజయ్య ఏకైక కుమారుడు దినాకర్‌తో ఘనంగా నిర్వహించబడింది.ఈ శుభకార్యానికి వివిధ గ్రామ సర్పంచ్ లు, మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీలు జడ్పీటీసీలు, గ్రామ పెద్దలు, మండల మరియు జిల్లా స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వధూవరులు తులసి దినాకర్‌లు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.అలాగే ఈ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# చేతుకు అందే ఎత్తులో విద్యుత్ తీగలు





- చొక్కారావుపల్లె గ్రామంలో ప్రధాన సమస్య విద్యుత్ తీగలే
- పట్టింపు లేని విద్యుత్ అధికారులు
- సమస్య గురించి ఫోన్ చేసిన లిఫ్ట్ చేయని విద్యుత్ అధికారులు

ప్రజాదివాస్

గన్నేరువరం మండలంలోని చొక్కారావు పల్లె గ్రామంలోని పంట పొలాలలో చేతుకు అందే ఎత్తులో విద్యుత్ తీగలు ఉన్నాయని పలుమార్లు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేదని చొక్కారావు పల్లె గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రతి విద్యుత్ స్తంభానికి చేతికి అందే ఎత్తులో ఉండడం వల్ల రైతులకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. ముఖ్యంగా రైతులు ట్రాక్టర్లతో పొలం దున్నడం మహిళలు నాటు వేసే టప్పుడు ప్రాణభయంతో పనిచేయాల్సి వస్తుందని వరి కోసేటప్పుడు హార్వెస్టర్లు తో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు మొరపెట్టుకున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి మా సమస్యను తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు. లేనిపక్షంలో జిల్లా కేంద్రంలోని విద్యుత్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు.చేతుకు అందే ఎత్తులో విద్యుత్ తీగలు చొక్కారావుపల్లె గ్రామంలో ప్రధాన సమస్య విద్యుత్ తీగలే

పట్టింపు లేని విద్యుత్ అధికారులు

గన్నేరువరం మండలంలోని చొక్కారావు పల్లె గ్రామంలోని పంట పొలాలలో చేతుకు అందే ఎత్తులో విద్యుత్ తీగలు ఉన్నాయని పలుమార్లు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేదని చొక్కారావు పల్లె గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రతి విద్యుత్ స్తంభానికి చేతికి అందే ఎత్తులో ఉండడం వల్ల రైతులకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. ముఖ్యంగా రైతులు ట్రాక్టర్లతో పొలం దున్నడం మహిళలు నాటు వేసే టప్పుడు ప్రాణభయంతో పనిచేయాల్సి వస్తుందని వరి కోసేటప్పుడు హార్వెస్టర్లు తో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు మొరపెట్టుకున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి మా సమస్యను తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు. లేనిపక్షంలో జిల్లా కేంద్రంలోని విద్యుత్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు.

# చేర్యాలలో ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు.

ప్రజాదివాస్



చేర్యాలలో ఈదుల్ అజ్హా (బక్రీద్) పండుగను ముస్లిం మైనారిటీ సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మజీద్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ఇక్బాల్, ఉపాధ్యక్షులు సలీం ఖురేషి కార్యదర్శి ఖాజా మీరా మొహియుద్దీన్ ఆధ్వర్యంలో ఈద్గా వద్ద కావలసిన ఏర్పాట్లు చేశారు.ఉదయం 8 గంటలకు ఈద్గా వద్దకు చేరుకున్న ముస్లిం మైనారిటీ సోదరులు ప్రత్యేక నమాజ్ నిర్వహించి దేశ ప్రజల శాంతి, సౌభ్రాతృత్వం కోసం ప్రార్థనలు చేశారు.అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ ముస్త్యాల అరుణా బాలనర్సయ్య, వైస్ చైర్పర్సన్ మేడిశెట్టి ఉమా శ్రీధర్, కౌన్సిలర్లు బబ్లూ, షరీఫా ఖాజాలు హాజరై ముస్లిం మైనారిటీ సోదరులకు బక్రీద్ శు భాకాంక్షలు తెలిపారు. ఇదే సోదరభావంతో ప్రతి సంవత్సరం పండుగను మంచి శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు ఇక్బాల్ బాగన్ , షఫ్ఫోద్దీన్, తాహెర్, తన్వీర్ , ఫయాంఖురేషి , మజీద్ కమిటీ మాజీ అధ్యక్షులు బడే మియా , ముఖిం, మైనారిటీ నాయకులు అసద్ , రఫ్యాత్ మోసిన్, సలీం , ఇమ్ము, అమ్జాద్ పలువురు ఉన్నారు .

# తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందవద్దు

**- వర్షానికి తడిసిన 10 మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లుకు తరలింపు**
**- అధికార యంత్రాంగం ముమ్మర చర్యలు**

ప్రజాదివాస్



తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని అధికార యంత్రాంగం భరోసా ఇస్తుంది. అకాల వర్షాలకు తడిసిన వెంటనే ధాన్యం రైస్ మిల్లుకు తరలించి రైతాంగానికి భరోసా ఇచ్చింది. జిల్లాలో అకాల వర్షం కురిసి ముస్తాబాద్ మండలం పోతుగల్ లోని ఐకేపీ కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడిసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా అధికార యంత్రాంగం వెంటనే స్పందించింది. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచనతో ఐకేపీ, పౌర సరఫరాల శాఖ అధికారులు కొనుగోలు కేంద్రానికి చేరుకొని దాదాపు 10 మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యాన్ని వెంటనే నామాపూర్ గ్రామంలోని బాలాజీ రైస్ ఇండస్ట్రీస్ కు తరలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు చేసి భరోసా కల్పించారు. జిల్లాలో నిన్నటివరకు 2 లక్షల 23 వేల 709 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు అప్రమత్తంగా ఉండేలా సూచనలు చేస్తున్నామని, వర్షం కారణంగా ధాన్యం తడిస్తే రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. ధాన్యం కొనుగోలు చేస్తామని అధికారులు స్పష్టం చేశారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**- పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సీఎం రేవంత్ రెడ్డి**

ప్రజాదివాస్



సిరిసిల్ల జిల్లా నియోజకవర్గం ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి
ఈ రోజు మండల కేంద్రంలోనీ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు ఏళ్ళ బాల్రెడ్డి ఆధ్వర్యంలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పక్క ప్రణాళికతో సీఎంఆర్ఎఫ్ నిధులను పేద మధ్యతరగతి వాళ్లకు అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతుంది అన్నారు ఈరోజు మండలానికి దాదాపుగా 04చెక్కులు వచ్చాయి దీని ద్వారా 1 లక్ష 50వేల రూపాయల వరకు పేద మధ్యతరగతి వారు లబ్ధి పొందారు అన్నారు ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆత్మ కమిటీ చేర్మెన్ కొండం రాజిరెడ్డి,పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు అన్నం శ్రీధర్ మిడిదొడ్డి భాను,రంజాని నరేష్,తలారి నర్సయ్య శీల ప్రశాంత్,గోవర్ధన్ నాయక్ మామిడ్ల అంజయ్య పుల్లూరి రవి బండారి సాయి తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాలు దగ్ధం

**- రైతులపశుగాసం, మోటర్ కేబుల్, పైపులు, స్టార్ట్ ర్లు దగ్ధం**
**- నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించండి**

ప్రజాదివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రమాదశాత్తు పంట పొలాల్లో గురువారం మంటలు చెలరేగాయి. రైతులు ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ ఎండ వేడితోపాటు బలంగా గాలులు వీచడం తో మంటలు వ్యాపించాయి. పంట పొలాలలో వివిధ రైతుల మోటర్ వైర్లు, పైపులు పశుగాసం గడ్డి కట్టలు కాలిపోయాయి. జరిగిన అగ్నిప్రమాదంలో, మోటర్ వైర్లు, పైపులు కాలి పోయాయని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు ఎవరైనా రైతు తన పంట అవశేషాలను కాల్చేందుకు నిప్పంటించార లేక ప్రమాదవశాత్తు. మంటలు చిలరేగాయ ఎండల తీవ్రతతో పాటు వడగాలులకు సుమారు వందల ఎకరాల వరకు మంట వ్యాపించాయి. డ్రిప్ పైపులు, కరెంట్ మోటర్లు, స్టాటర్లు, కేబుల్ వైర్లు, పంటలకు నీరందించే పైపులు, బోరు మోటర్లు అగ్నికి ఆహుతయ్యాయి. రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అధికారులు స్పందించి కాలిపోయిన పశు గ్రాసానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని కోరారు.

# రష్యా-ఉక్రెయిన్ మధ్య నాలుగేళ్లుగా కొనసాగుతోన్న యుద్ధం... ఎప్పటికి ముగుస్తుందో తెలియని పరిస్థితి...

ప్రజాదివాస్

ఈ నేపథ్యంలో కొన్ని సంచలన గణాంకాలు వెలుగులోకి వచ్చాయి. 2022 నుంచి జరుగుతోన్న ఈ ఘర్షణల్లో రష్యాకు సైనిక పరంగా భారీ నష్టం వాటిల్లినట్లు కనిపిస్తోంది. ఈ పోరులో 5 లక్షల మంది మాస్కో సైనికులు ప్రాణాలు కోల్పోయారని బ్రిటన్ నిఘా వర్గాలు అంచనావేశాయి.
మరోవైపు, యుద్ధం ప్రారంభమైన దగ్గరినుంచి తాము 55 వేలమంది సైనికులను కోల్పోయినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ఈ ఫిబ్రవరిలో వెల్లడించారు. ఇరువైపులా ప్రాణనష్టం భారీగానే ఉన్నా.. రెండు దేశాలు వాస్తవ లెక్కలను వెల్లడించట్లేదనే ఆరోపణలున్నాయి. గత నాలుగేళ్లుగా డాన్బాస్ ప్రాంతంలోని ఉక్రెయిన్ స్థావరాలపై దాడుల కోసం రష్యా తన సైనికులను దశలవారీగా మోహరించింది. కొత్తగా చేరిన సైనికులు, జైళ్ల



నుంచి నియమించుకున్నవారు ఈ ఘర్షణల్లో పాల్గొన్నారు. వారికి సరైన శిక్షణ లేకపోవడం.. యుద్ధరంగంలో భారీగా ప్రాణనష్టానికి దారితీస్తున్నట్లు కనిపిస్తోంది.మరోవైపు, అమెరికా, దాని మిత్రదేశాలు సరఫరా చేసే క్షిపణి వ్యవస్థలు, ఫిరంగి, అధునాతన డ్రోన్లను ఉక్రెయిన్ ఉపయోగిస్తోంది. కమాండ్ పోస్టులు, సైనిక సమూహాలు లక్ష్యంగా జెలెన్స్కీ సైన్యం దాడులు చేస్తోంది. దాంతో ఈ నష్టం మరింత పెరిగిందనే అంచనాలున్నాయి. ఈ దాడులను ఎదుర్కొనేలా రష్యా సుశిక్షితులైన సైనికులను నియమించుకోలేకపోతుందని, విధుల్లో ఉన్నవారిని కాపాడుకునేలా ఎలాంటి రక్షణకవచాలను సమీకరించలేకపోతుందని యూకే నిఘా వర్గాలు అంచనా వేశాయి. ఈ కారణాలే రష్యాను దెబ్బతీస్తున్నట్లు విశ్లేషణలు వినిపిస్తున్నాయి.ఇదిలా ఉంటే, ఆర్మీలో యువతను చేర్చుకునేందుకు రష్యా ప్రభుత్వం వారికి పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు ప్రకటిస్తోంది. ఇందులో భాగంగా రక్షణశాఖతో ఒప్పందం కుదుర్చుకునే వారికి, వారి కుటుంబాలకు ఉండే రుణాల్లో 10 మిలియన్ రూబుల్స్ (సుమారు రూ.1.33కోట్లు) వరకు మాఫీ చేస్తామని హామీ ఇచ్చింది.కొత్తగా సైన్యంలో చేరాలనుకునే వారు కనీసం ఏడాది పాటు కొనసాగుతానని హామీ ఇవ్వాల్సి ఉంటుందని, ఇందుకు సంబంధించిన నిర్ణయంపై రష్యా అధ్యక్షుడు పుతిన్ సంతకం చేసినట్లు వార్తలు వచ్చాయి.

# సఫాయి కార్మికుని అవతారం ఎత్తిన సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిలర్ బింగి రాంబాబు

ప్రజాదివాస్





సిరిసిల్ల మున్సిపల్ 25 వ వార్డు లో గత మూడు నెలలుగా మురికి కాలువ సిల్ట్ తీయడానికి సఫాయి కార్మికుడు లేదనీ అధికారులకు ఎన్ని సార్లు అడిగినా స్పందించడం లేదని వార్డులో మురికి కాలువల్లో చెత్త చెదారం నిండి పోయి మురుగు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి దుర్గంధం వెద జల్లుతూ ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. ప్రజల దృష్టిలో నేను నిర్లక్ష్యం చేస్తున్నట్టు సమస్య పరిష్కారం కోసం పట్టించుకోవడం లేదు అన్న పరిస్థితి వచ్చింది అందుకే నమ్మి ఓటేసిన ప్రజలకు ఈ బాధ్యత లేని అధికారుల నిర్లక్ష్య వైఖరి వలన నేను ఏమి చేయలేకపోతున్నానని కానీ ఇలాగే చూస్తూ ఉండబోనని ప్రజలకోసం వారికి సేవ చేయడం కోసం ఏం చేయడానికైన సిద్ధమేనని అందుకే ఈరోజు సఫాయి కార్మికునిలా పార పట్టి కాల్వలు శుభ్రం చేసానని చెప్పుకొచ్చారు. మరి ప్రజలకు ప్రజల కోసం పనిచేసే ప్రజా ప్రతినిధులకు బాధ్యత వహించని ఈ అధికారులు ఉద్యోగాలు ఎందుకు చేస్తున్నట్టు జీతాలు ఎందుకు తీసుకుంటున్నట్టు అని వార్డు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు

# రేపు (మే 29) ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (ఈ ఆర్ సి ) ముందుకు బీఆర్ఎస్ పార్టీ

ప్రజాదివాస్




ప్రజాభిప్రాయ సేకరణకు హాజరై, వాదనలను వినిపించనున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి ఆధ్వర్యంలోని బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి బృందం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 'రైతు డిస్కం' పేరుతో చేపట్టిన చర్యలను మరియు ఆ నిర్ణయం వెనుక ఉన్న కుట్రలను ప్రజల ముందు ఉంచేందుకు బీఆర్ఎస్ సిద్ధమైంది. రేపు ఉదయం 10 గంటలకు ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (ఈ ఆర్ సి ) ముందు జరగనున్న ప్రజాభిప్రాయ సేకరణలో, తెలంగాణ రైతాంగం మరియు ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ తన గళాన్ని వినిపించనుంది.
ఈ ప్రజాభిప్రాయ సేకరణకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి బృందం హాజరు కానుంది. ఈ బృందంలో మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి, సీనియర్ నాయకులు, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిలతో పాటు ఇతర సీనియర్ నాయకులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు.రైతు డిస్కం' ప్రతిపాదనల వల్ల రైతాంగానికి, రాష్ట్ర విద్యుత్ రంగానికి వాటిల్లే నష్టాలను మరియు ప్రభుత్వ వైఖరిని ఈ సందర్భంగా పార్టీ ప్రతినిధులు కమిషన్ దృష్టికి తీసుకెళ్లనున్నారు.

# భారతదేశ హరిత విప్లవానికి ప్రపంచవ్యాప్త గుర్తింపు




ప్రజాదివాస్

అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించిన సుందర్బన్స్ మడ అడవుల పరిరక్షణ కార్యక్రమం జర్మనీకి చెందిన ప్రతిష్టాత్మక జాతీయ సాంస్కృతిక రేడియో డ్యూచ్‌లాండ్‌ఫంక్ కల్తుర్' ద్వారా ఈ ఉద్యమానికి ప్రత్యేక ప్రశంసలు
ప్రకృతి, దృఢ సంకల్పం, సామాజిక స్ఫూర్తి కలగలిసిన సుందర్బన్స్ మడ అడవుల పెంపకంపై జర్మన్ రేడియో ప్రత్యేక ప్రసారం.మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ దర్శనికతతో రూపుదిద్దుకున్న 'గ్రీన్ ఇండియా ఛాలెంజ్' ఉద్యమం సంతోష్ కుమార్ నాయకత్వంలో చెట్లు నాటడం, జీవవైవిధ్యాన్ని పరిరక్షించడం కోసం చేతులు కలిపిన లక్షలాది మంది ప్రజలు.ప్రపంచంలోనే అతిపెద్ద పౌర-నేతృత్వ వాతావరణ ఉద్యమాలలో ఒకటిగా 'గ్రీన్ ఇండియా ఛాలెంజ్' గుర్తింపు ఈ పర్యావరణ కార్యక్రమాన్ని ప్రముఖంగా ప్రసారం చేసిన జర్మనీ జాతీయ సాంస్కృతిక రేడియో సుందర్బన్స్‌లోని పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణి సంరక్షణ, సామాజిక సాధికారత కలిసిన నమూనాగా నిలిచింది అంటూ ప్రశంశలు.లక్షలాది మంది పౌరులు చెట్లు నాటడం, పర్యావరణ పునరుద్ధరణలో భాగస్వాములయ్యారు.భారతదేశం వాతావరణ, గ్లోబల్ గ్రీన్ మూవ్‌మెంట్‌లో కీలక పాత్ర పోషిస్తోన్న గ్రీన్ ఇండియా చాలెంజ్ .

# గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

**వేడుకల్లో పాల్గొన్న. తెలంగాణ వక్ఫ్ బోర్డ్ చైర్మన్. సయ్యద్ అజ్మతుల్లా హుస్సేని**



ప్రజాదివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఈద్గాహ్‌లో ఈదుల్ అజ్హా నమాజ్‌ను గురువారం ఉదయం 9 గంటలకు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జామా మసీదు ఖతీబ్ ,ఇమామ్ హాఫిజ్ అబుల్ కలాం నమాజ్‌తో పాటు ఖుత్బా నిర్వహించారు. తన ప్రసంగంలో ఈదుల్ అజ్హా ప్రాముఖ్యతను వివరించి, ఈ పండుగ ఇబ్రాహీం అలైహిస్సలాం త్యాగస్ఫూర్తిని గుర్తు చేస్తుందని, ముస్లింలకు త్యాగం, సహనం, సోదరభావం సందేశాన్ని అందిస్తుందని తెలిపారు.
ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుసైనీ ఈద్ నమాజ్‌లో పాల్గొనేందుకు తన స్వగ్రామానికి విచ్చేశారు.ఈద్గాహ్ ఏర్పాట్లను కమిటీ సభ్యులు ఎస్కే కలీం, మహమ్మద్ అస్లం, సయ్యద్ సాదత్, సయ్యద్ అర్బాజ్, సయ్యద్ హాష్మీ తదితరులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.నమాజ్ అనంతరం హిందూ సోదరులు ఈద్గాహ్‌కు చేరుకుని ముస్లిం సోదరులకు ఈద్ శుభాకాంక్షలు తెలియజేయడం సామరస్యానికి నిదర్శనంగా నిలిచింది.

# తడిసిన ధాన్యం సైతం కొనుగోలు చేస్తాం..

- రైతులెవ్వరు అధైర్య పడవద్దు..
- దేశంలో ఎక్కడా లేనివిధంగా రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేశాం..
- బిజెపి విమర్శలు విడ్డూరంగా ఉన్నాయి..
- రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి..




ప్రజాదివాస్

రాష్ట్రంలో యాసంగిలో రైతులు రైతులు పండించిన మారుమూల గ్రామాల్లోని వరి ధాన్యాన్ని సైతం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేసి బాయిల్డ్ మిల్లులకు తరలిస్తామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లాలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ శ్రీధర్ బాబు రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్, భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు తో కలిపి పెద్దపల్లి జిల్లాలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 8,885 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలిస్తామని మంత్రి ఈ సందర్భంగా తెలంగాణ రైతులకు హామీ ఇచ్చారు. యాసంగి సీజన్లలో రాష్ట్రంలో ఇప్పటి వరకు 58 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు మంత్రి వివరించారు. మరో 17 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని మంత్రి తెలిపారు. ఇప్పటి వరకు 8లక్షల మంది రైతులకు రూ.11వేల కోట్ల రూపాయలు చెల్లించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.భారతదేశంలో ఎక్కడ లేని విధంగా రికార్డు స్థాయిలో ధాన్యం, మక్కలు కొనుగోలు చేశామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. బీజేపీ నాయకులు చేస్తున్న ప్రచారం విడ్డూరంగా ఉందని మంత్రి ఉత్తమ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర చెల్లించి రాష్ట్రంలో 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరిస్తే కేంద్రం ఇప్పటి వరకు 51లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే సేకరించిందని మంత్రి ఉత్తమ్ కుమార్ అన్నారు. మిగిలిన 25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసిందని మంత్రి వివరించారు. డిసెంబర్ 2023 తర్వాత కేంద్రం ప్రకటించిన మద్దతు ధరకు అదనంగా రూ. 16,470 కోట్లు చెల్లించి రైతుల వద్ద రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిందని మంత్రి తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు పూర్తి అయ్యే వరకు ఇసుక క్వారీలు నిలిపివేసి ఇసుక లారీలను ధాన్యం తరలింపు కోసం ఉపయోగించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి జిల్లాలో ధాన్యం సేకరణ వల్ల చొరవ చూపిన అధికారులను, మిల్లర్లను, ప్రజాప్రతినిధులను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు.





మేకార్తి దినపత్రిక పేపర్ చదువుతున్న కుతాడి శివరాజ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా కరీంనగర్

# కంట నీరు తెప్పించే భారత మాజీ ప్రధాని నిజాయితి

ప్రజాదివాస్

లాల్‌బహదూర్ శాస్త్రి దేశ ప్రధానమంత్రి అయిన తరువాత కూడా ఆయన కొడుకులు సిటీ బస్సుల్లోనే ప్రయాణించేవారు.కొందరు స్నేహితులు ఈ విషయంగా కొంచెం గేలిచేయడంతో, కారు కొనమని వాళ్ళు తండ్రి (శాస్త్రీ) మీద వొత్తిడి చేస్తే ఇష్టంలేకపోయినా, ఆయన అక్కడక్కడ అప్పులు చేసి ఒక ఫియట్‌కారు కొన్నారు. కారు కొనేందుకు చేసిన అప్పు ఇంకా 4600 రూపాయలుండగా శ్రీ శాస్త్రీ మరణించారు.ఈ విషయం దినపత్రికల్లో వచ్చిందట.దేశవ్యాప్తంగా శాస్త్రీ అభిమానులు,ఆయన భార్య శ్రీమతి లలితాశాస్త్రీకి మనీఆర్డర్ చేశారట,రెండు సంవత్సరాలపాటు ఆమె మనిఆర్డర్‌లు అందుకొన్నారట. కానీ ఆమె, డబ్బు పంపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలతో ఉత్తరం వ్రాస్తూ, డబ్బును కూడా వాపసు పంపించేసారట.మరో సందర్భంలో! లాల్‌బహదూర్‌శాస్త్రి ప్రధానిగా ఉన్న సమయంలో వారి పెద్దకొడుకు హరికృష్ణశాస్త్రీ అశోక్ లేలాండ్ సంస్థలో ఉద్యోగం చేస్తుండేవారు,

ఆ సంస్థవారు హరికృష్ణశాస్త్రీకి సీనియర్ జనరల్ మేనేజర్‌గా ప్రమోషన్ ఇచ్చారు. సంతోషించిన హరికృష్ణశాస్త్రీ మరుసటిరోజు, లాల్‌బహదూర్‌శాస్త్రీకి ఈ విషయం తెలిపారు,ఒక నిమిషం ఆలోచించి, "హరీ, ఆ సంస్థ, ఆకస్మాత్తుగా నీకెందుకు ప్రమోషన్ ఇచ్చిందో నేను ఊహించగలను. కొన్నిరోజుల తరువాత, ఆ కంపెనీవాళ్ళు ఏదో ఒక సహాయం చేయండని నా దగ్గరకు వస్తారు, నేను వారికాసహాయం చేస్తే దేశ ప్రజలు దానిని ఎలా అర్థం చేసుకుంటారో నాకు తెలుసు, నీకూ తెలుసు.పాలకుల యొక్క నిజాయితీని ప్రజలు శంకించేలాగా జీవించడానికి నేను వ్యతిరేకం. కాబట్టి నీవు వెంటనే ఆ సంస్థలో నీ ఉద్యోగానికి రాజీనామా చేయి, నేను ప్రధానిగా వున్నంతకాలమూ నీవు ఆ సంస్థలో ఉద్యోగం చేయడానికి వీలు లేదు" అన్నారట.అటువంటి వ్యక్తిత్వాన్ని నేటి వ్యవస్థలో చూస్తామా ?దేశ ప్రధాని కాకముందు లాల్‌బహదూర్‌శాస్త్రీ ఉత్తరప్రదేశ్‌లో అలహాబాద్ మునిసిపల్ ఎన్నికలలో గెలిచారు, దానితో సహజంగా "అలహాబాద్ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టు"కు కూడా ట్రస్టీఅయ్యారు, అపుడు అక్కడ 'టాగూర్‌నగర్' అనే పేరుతో 1/2 ఎకరా భూమిని ప్లాట్లుగా విభజించి వేలానికి పెట్టారు, శాస్త్రీగారు వూళ్ళో లేని సమయంలో, ఆయన అంతరంగిక మిత్రుడొకాయన కమీషనర్‌ను కలిసి 'శాస్త్రీ'కి సొంత ఇల్లులేదు కాబట్టి ట్రస్టు సభ్యులందరూ ఒక్కో ప్లాటు దక్కించుకొనేలాగా ఒప్పించి, తనకు,శాస్త్రీకి ఒక్కో ప్లాటు సంపాదించగలిగాడు. ఆ విషయాన్ని శాస్త్రీ భార్య లలితా శాస్త్రీతో చెపితే "పోనీలెండి, అన్నయ్యగారూ, మీ ప్రయత్నం కారణంగా ఇన్నేళ్ళకు 'స్వంత ఇల్లు' అనే మా కల నెరవేరబోతుంది అని సంతోషించారట.రెండురోజుల తరువాత అలహాబాద్ తిరిగొచ్చిన శాస్త్రీకి ఈ విషయం తెలిసింది, ఆయన చాలా బాధపడ్డారు.తన



ఆంతరంగిక మిత్రుడిని పిలిచి "నాకు ఈ విషయం తెలిసినప్పటినుండి రాత్రిళ్ళు నిద్రపట్టడం లేదు, మనం ప్రజాప్రతినిధులం, ప్రజలముందు నిజాయితీగా నిలవాల్సిన వాళ్ళం, నేను నా ప్లాటును వాపసు ఇచ్చేస్తున్నాను, మీరుకూడా వాపసు ఇచ్చేయండి లేదా రాజీనామాచేసి, సాధారణ పౌరుడిగా వేలంపాటలో పాల్గొని, కావాల్సి వుంటే ప్లాటును దక్కించుకోండి"అని చెప్పి ప్లాటును ట్రస్టుకే వాపసు ఇచ్చేసారట.జీవితాంతం స్వంత ఇల్లులేకుండానే జీవించారు దేశ ప్రధాని ఐన లాల్‌బహదూర్ శాస్త్రి !ఇలాంటి వ్యక్తిత్వాలే జాతిని నిర్మిస్తాయి !మిత్రులారా ఒక్కసారి ఆలోచించండి ప్రస్తుత రాజకీయ పార్టీల ఎవరు ఉన్నారు..చిన్న గల్లీ లీడర్ కూడా..కాంట్రాక్టర్లు గా మారుతున్న కాలానికి.. దొరికిన కాడికి దోచుకున్నరంట.. అసలు వీళ్ళను అనడం తప్పు మరవాల్సింది..మనమే ఓటు కు నోటు..తీసుకుని ఓటు వేస్తున్న మనమే..

# అది 1966, అప్పటి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి

ప్రజాదివాస్



చరష్యా పర్యటనలో తాష్కెంట్‌లో తాష్కెంట్ ఒప్పందపై సంతకం పెట్టిన నాటి రాత్రి అనుమానాస్పద స్థితిలో మరణించారు. ఆయన శరీరం మొత్తం నీలి రంగులోకి మారిపోయింది (విష ప్రయోగం) ఆయన శరీరం మీద కొన్ని తెగిపోయిన గాయాలు కూడా ఉన్నాయి.. లాల్ బహదూర్ శాస్త్రి గారి కుటుంబం పోస్ట్ మార్టం కోసం డిమాండ్ చేశారు, కానీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకోలేదు. 1967 లో లాల్ బహదూర్ శాస్త్రి పి.ఎ మరియు ఆయన వ్యక్తిగత డాక్టర్‌లు శాస్త్రి మరణం విషయంలో సాక్ష్యం చెప్పడానికి బయలుదేరారు కాని మార్గ మధ్యంలో ప్రమాదవశాత్తు మరణించారు..ఆ తరువాత ఇందిరా గాంధీ భారత ప్రధాని అయ్యారు..చిన్న పిల్ల వాడికి కూడా అర్థం అవుతుంది శాస్త్రి గారి మరణం వెనుక ఎవరు ఉన్నారన్నది..చరిత్రలో ఇవేవీ మనకు తెలియకుండాచేసి, లాల్ బహదూర్ శాస్త్రి గుండెపోటుతో మరణించారని మనందరినీ నమ్మించారు..ఇలాంటి ఘన చరిత్రలు ఎన్నో ఖాన్ గ్రెస్ పార్టీ సొంతం....!!

# బీరప్ప జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య

ప్రజాదివాస్

తంగళ్ళపల్లి మండలం,మండేపల్లి గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప,కామరతి కళ్యాణం,బీరప్ప జాతర నిర్వహిస్తున్నారు.ఈ మహోత్సవంలో మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్మాణానికి పదివేల రూపాయలు తనవంతు ఆర్థిక సహాయం అందించారు.ఆలయ నిర్వాహకులు ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించారు.



సకాలంలో వర్షాలు కురవాలని,పాడి పంటలు బాగా పండాలని, మండల ప్రజలు, గ్రామస్తులు బీరప్ప దేవుని కృపతో ఆయురారోగ్యాలతో తులతూగాలని కోరుకున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షులు కసాని శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షులు నక్క రవి, బిఆర్ఎస్ నాయకులు,రాగిపెల్లి కిష్టారెడ్డి, అమరగొండ ప్రభుదాస్,అమరగొండ ప్రశాంత్,పెద్ది రాజు,అమరగొండ కృష్ణప్రసాద్, బండి బక్కయ్య,ఒగ్గు మల్లేశం,గుంటి శ్రీను,పెంటల అభిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ద్వాదశి రోజు అన్నదానం.

ప్రజాదివాస్

ద్వాదశి రోజు పేదలకు అన్నదానం చేయడం ఎంతో సంతృప్తినిస్తుందని శ్రీ అన్నపూర్ణాదేవి సేవా పరపతి సంఘం అధ్యక్షులు తడక లింగమూర్తి గుప్త, ప్రధాన కార్యదర్శి శేరి బాల నారాయణ గుప్త అన్నారు.గురువారం స్థానిక భవాని శంకర్ క్లాత్ షోరూమ్ పాత బస్టాండ్ వద్ద ద్వాదశి సందర్భంగా అన్నపూర్ణాదేవి సేవా పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని తడక లింగమూర్తి గుప్త, బాల నారాయణ గుప్త లు కమిటీ సభ్యులు పిఆర్వో దిడిగం నర్సింహులు, కోశాధికార్లు అయిత రాంప్రకాష్ , బచ్చు రమేష్ లు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ప్రసంగించారు. అన్నదానం అంటేనే మనతో ఏ బంధం లేని నిరు పేదలను భగవంతునిగా భావించి చేసే మహత్కార్యమని, అన్నదానం జరిగే చోటకు భగవంతుడు పేదవారి రూపం దాల్చి వస్తాడని పురాణాలు చెపుతాయని ఆయన అన్నారు. గత రెండు సంవత్సరాలుగా ప్రతి ద్వాదశి రోజు వైశ్య సంఘం ఆధ్వర్యంలో పేదలకు చేసే అన్నదానంతో ఎంతో పుణ్యం, ఆత్మసంతృప్తి కలుగుతుందని వారు అన్నారు. అన్ని దానాలకెల్ల అన్నదానం గొప్పదని, ప్రతి ఒక్కరూ ఇదేస్ఫూర్తితో ఏదో ఒక రూపంలో దానాలను చేయాలని సూచించారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవతా



విలువలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు,వైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రజలకు చల్లని మజ్జిగ పంపిణి

- చేస్తున్న బెంద్రం.తిరుపతి రెడ్డి

ప్రజాదివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలనికి వచ్చే వేలాది మంది ప్రజలకు ఎండ తీవ్రత నుండీ ఉపశమనం కలిగించేందుకు చల్లని ఉచిత మజ్జిగ డి టి ఆర్ ( బెంద్రం. తిరుపతి రెడ్డి ఫౌండేషన్ ద్వారా పంపిణీ చేస్తున్న బెంద్రం.తిరుపతి రెడ్డి మండల యువజన సంఘాల అధ్యక్షులు, నాయకులు ఫౌండేషన్ సేవా ప్రతినిదులు గుగ్గిళ్ళ.ఆంజనేయులు గౌరవేని.శ్రీనివాస్ కసుపాక.జగన్ గొడుగు.రాకేశ్ , ఆటో.మల్లేశం ఈ పుణ్య సేవాలో పాలుగోన్నారు.

## అన్నదాతల గోసలు వింటూ... కల్లాల్లో ధాన్యం పరిశీలిస్తూ బీజేపీ భరోసా యాత్ర



ప్రజాదివాస్

ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ అసమర్థతను నిలదీస్తూ క్షేత్రస్థాయి పరిశీలనకు తెలంగాణ బీజేపీ నేతలు 4వ రోజు నిర్మల్ జిల్లాలో కొనసాగిన లిరైతు గోస - బీజేపీ భరోసా యాత్ర ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం నిర్మల్ జిల్లా కడెం, ఖానాపూర్ ఐకేపీ కేంద్రాలు, కొనుగోలు కేంద్రాలాను బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యేలు రాకేష్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, రామారావు పాటిల్, ఏమ్మెల్సీ అంజిరెడ్డి తో కలిసి రైతుల ధాన్యం పరిశీలించిన టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య మండుటెండను సైతం లెక్క చేయకుండా ఐకేపీ సెంటర్లలో రైతులతో మాట్లాడుతూ,.. ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులును అడిగి తెలుసుకున్న ఏమ్మెల్సీ కొమరయ్య రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారుల నిర్లక్ష్యంతో కల్లాలో తడిసి మొలకెత్తిన వారి ధాన్యాన్ని చూసి చలించిపోయిన ఏమ్మెల్సీ కొమరయ్య కల్లా ముందే ధాన్యం తడిసిపోయినా ఎవరు పట్టించుకోవడం లేదని కన్నీరు పెట్టుకున్న రైతులను ఓదార్చి ధైర్యం చెప్పిన బీజేపీ ప్రజాప్రతినిధులు

## అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు ఇవ్వాలని డిమాండ్ - భూ రక్షణ సమితి సమావేశం

ప్రజాదివాస్



వరంగల్‌లో గురువారం నత్తి కోర్నెల్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్రంలోని అసైన్డ్ భూముల రైతులకు యాజమాన్య హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ భూ రక్షణ సమితి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి భూ రక్షణ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుగ్గ మైసన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

నూతన జిల్లా అధ్యక్షుల నియామకాలు:

ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో నూతన కమిటీలను ప్రకటించారు. 1. ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి: నత్తి కోర్నెల్ 2. వరంగల్ జిల్లా: కందికట్ల రాజయ్య 3. హన్మకొండ జిల్లా: పాముల రమేష్ 4. జనగామ జిల్లా: మిద్దెపాక మహేందర్ 5. మహబూబాబాద్ జిల్లా: పందుల సారన్న 6. భూపాలపల్లి జిల్లా: మంద సాబయ్య 7. ములుగు జిల్లా: పెండేల సుందర్ 8. రాష్ట్ర వైస్ చైర్మన్ అర్షం అశోక్

**హాజరైన ప్రముఖులు:**

రాష్ట్ర ఉపాధ్యక్షులు మిద్దెపాక సిద్దులు, ాజ ఁ ాా అల్లా సిటీ చైర్మన్ దళిత రత్న డబ్బేట రమేష్, మరియు ఉమ్మడి జిల్లాలోని అసైన్డ్ భూముల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రధాన డిమాండ్: దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న అసైన్డ్ భూముల పట్టాదారులకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పించి, కొనుగోలు-అమ్మకాలకు అనుమతి ఇవ్వాలని రాష్ట్ర భూ రక్షణ సమితి ప్రభుత్వాన్ని కోరింది.

## పెద్దమ్మ తల్లి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి..



దౌల్తాబాద్ మండలం మచిన్‌పల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ పెద్దమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో మచిన్ పల్లి గ్రామం సర్పంచ్ బొక్కల నాగరాజు, ఉమ్మడి దౌల్తాబాద్ఏరాయపోల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలపురం కనకయ్య యాదవ్, వైస్ చైర్మన్ మద్దెల స్వామి, సర్పంచ్ అనురాధ రమేష్, రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పట సుధాకర్ ముదిరాజ్, నాయకులు దుర్గా ప్రసాద్, సిద్ధ గౌడ్ బాలశేఖర్ రెడ్డి, మద్దెల మల్లేశ్, దుద్దెడ స్వామి, శివ లింగం, సోలిపేట ప్రసాద్ రెడ్డి, కోమటిరెడ్డి పద్మా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

# ఒకే కార్డులో అన్ని సంక్షేమ పథకాలు..

## 'సమగ్ర సంక్షేమ కార్డు'పై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

ప్రజాదివాస్

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలన్నీ ఒకే కార్డులో అందుబాటులో ఉండేలా 'సమగ్ర సంక్షేమ కార్డు (యూనిఫైడ్ కార్డ్)' రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏ పౌరుడికి ఏ శాఖ ద్వారా, ఏ పథకం కింద, ఎంత మేర లబ్ధి చేకూరుతోందో ఈ కార్డు ద్వారా స్పష్టంగా తెలిసే విధంగా వ్యవస్థ ఉండాలని సూచించారు. ఈ మేరకు తక్షణమే అవసరమైన చర్యలు చేపట్టాలని, అన్ని శాఖల నుంచి లబ్ధిదారుల డేటాను సేకరించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని సీఎం ఆదేశించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, సీఎం స్పెషల్ సెక్రటరీ బి. అజిత్ రెడ్డి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి తదితర ఉన్నతాధికారులతో జరిగిన సమీక్షలో ఈ అంశంపై ముఖ్యమంత్రి ప్రత్యేకంగా చర్చించారు. సమగ్ర సంక్షేమ కార్డు ద్వారా రాష్ట్రంలోని ప్రతి పౌరుడి పూర్తి సంక్షేమ ప్రొఫైల్ ఒకే చోట అందుబాటులోకి వస్తుందని సీఎం తెలిపారు. ఈ డేటాను అన్ని కోణాల్లో కృత్రిమ మేధస్సు (ఏఐ) సహాయంతో విశ్లేషిస్తే సంక్షేమ పథకాల అమలులో మరింత పారదర్శకత పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ విధానం అమల్లోకి వస్తే నిజమైన అర్హులకు ప్రభుత్వ పథకాలు మరింత కచ్చితంగా చేరుతాయని, అదే సమయంలో అనర్హులను సులభంగా గుర్తించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం వివిధ శాఖలు వేర్వేరుగా కార్డులు జారీ చేసే విధానానికి బదులుగా, ఐటీ శాఖ ఆధ్వర్యంలో ఒకే సమగ్ర సంక్షేమ కార్డు ఉండాలని సూచించారు. టెక్నాలజీపై మంచి పట్టున్న, చురుగ్గా పనిచేసే యువ అధికారులను ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేయాలని సీఎం అధికారులకు సూచించారు. ఈ కార్డులో ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి, ఫీజు రీయింబర్స్‌మెంట్, కార్మిక శాఖ, విద్యాశాఖ, బీమా పథకాలు తదితర సంక్షేమ వివరాలు సమగ్రంగా ఉండాలని చెప్పారు. అవసరమైతే ఆధార్ తరహాలో రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక యూనిక్ ఐడెంటిటీ నంబర్ ఇవ్వడంపై కూడా ఆలోచించాలని సూచించారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే వివరాలను కూడా ఈ కార్డుతో అనుసంధానం చేయాలని సీఎం సూచించారు. అలాగే వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఖ్యతో పాటు ఇతర వివరాలను సేకరించాలని ఐటీ శాఖకు ఆదేశాలు జారీ చేశారు. ఏఐ ఆధారిత ప్రొఫైలింగ్ విధానం అమలు చేయాలని సూచించిన సీఎం, ఎక్కడైనా మరణ ధృవీకరణ




పత్రం జారీ అయితే ఆ సమాచారం వెంటనే చేయూత పెన్షన్ డేటాబేస్‌కు చేరి తక్షణ చర్యలు ప్రారంభమయ్యే విధంగా వ్యవస్థ ఉండాలని తెలిపారు. ప్రజల ఆరోగ్య ప్రొఫైల్‌ను కూడా ఈ సమగ్ర సంక్షేమ కార్డుతో అనుసంధానం చేయాలని సూచించారు. కేరళ నుంచి గల్ఫ్ దేశాలకు వలస వెళ్లే ఉద్యోగుల కోసం అమలు చేస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం సూచించారు. నైపుణ్యాభివృద్ధి, శిక్షణ కార్యక్రమాలు, పాస్‌పోర్ట్‌లు, వీసాల జారీకి సంబంధించిన సమాచారం ఒకే చోట అందుబాటులో ఉంటే అనధికార ఏజెంట్ల ప్రమేయం తగ్గే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. పేదలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ఖచ్చితంగా చేరేలా, ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం ప్రభావాన్ని అంచనా వేసేలా సమగ్ర సంక్షేమ కార్డు కీలక పాత్ర పోషించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## చేనేత కార్మికుల 10 వ తరగతి విద్యార్థులకు ఐ ఐ హెచ్ టి టెక్స్టైల్ పార్క్ లో కోర్స్ అవగాహన సదస్సు

ప్రజాదివాస్

సిరిసిల్ల పట్టణంలో చంద్రంపేట జ్యోతి నగర్ వార్డులో మరమగ్గాల కార్ఖానాలో చేనేత జౌళి శాఖ కోఆర్డినేటర్ వేముల మార్కండేయులు ఆధ్వర్యంలో మురముగ్గాల కార్మికులకు ఆసాములకు చేనేత కార్మికుల తల్లిదండ్రులకు విద్యార్థులకు ఐఐఎస్టిపై అవగాహన కలిగించడం కలిగింది ఈరోజు 10:30 గంటలకు విద్యార్థులకు కలసి కరపత్రాలను అప్లికేషన్ ఫారాలను అందించడం జరిగింది ఈ సందర్భంగా వేముల మార్కండేయులు మాట్లాడుతూ. టెక్స్టైల్ కోర్సు యొక్క ప్రయోజనాలను వివరించడం జరిగింది. పదవ తరగతి పాస్ ఉంటే సరిపోతుంది. విద్యార్థిని విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ముందుకు రావాలని కోరారు. జూన్ 2 వరకు చివరి తేదీ. కనక ఆసక్తి గల విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలి. రాష్ట్రస్థాయిలో 60 సీట్లు మాత్రమే ఉన్నాయి. ఇప్పటివరకు సిరిసిల్ల నుండి 31 మంది విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. సిరిసిల్ల పవర్లూమ్ పరిశ్రమ కు చెందిన విద్యార్థులు టెక్స్టైల్ రంగంలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తమ కీర్తి కెరటం ఎగరవేయాలని విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఈ కోర్సును అభ్యసించాలని అభ్యసించడానికి వేముల మార్కండేయులు కృషి



చేస్తున్నారు. చేనేత కార్మికుల పిల్లలు టెక్స్టైల్ కోర్సు పూర్తి చేయడానికి ముందుకు రావాలని కోరారు. చేనేత పవర్లూమ్ పరిశ్రమకు చెందిన తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించాలని ఈ రంగం వైపు రెండు మార్కండేయులు కోరారు భారతదేశంలో విస్తృత రంగం వ్యవసాయ రంగం తర్వాత టెక్స్టైల్ రంగం మాత్రమే సిరిసిల్లపరిశ్రమకు చెందిన విద్యార్థులు ముందుకు రావాలి విద్యార్థులకు మంచి అవకాశం. రాష్ట్ర ప్రభుత్వం 2500 రూపాయలు ఇస్తూ... కేంద్ర ప్రభుత్వం 5000 రూపాయల స్కాలర్షిప్ లిస్ట్. ప్రభుత్వ ఉద్యోగం కూడా కల్పించే సువర్ణ అవకాశం నేటి విద్యార్థులకు ఒక వరం. చేనేత వారసత్వ సంపద పరిరక్షణ కోసం విద్యార్థులు యువత భాగస్వామ్యం కావాలి. అప్పుడే భవిష్యత్ తరాల కోసం చేనేత కలను అందించిన వాళ్ళం అవుతామని కోరారు. నరాలను పోగులుగా చేసి... రక్తాన్ని రంగుగా మార్చి... గుండెలను కండేలుగా మార్చి... చెమట చుక్కలను చీరలుగా మార్చి... పేగులను వస్త్రాలుగా తయారు చేస్తున్న . చేనేత కార్మికుల పిల్లలను టెక్స్టైల్ ఇంజనీర్లుగా తయారు చేయడానికి ప్రభుత్వం టెక్స్టైల్ కోర్సును ప్రోత్సహిస్తుంది. ఐ ఐహెచ్ టి యూనివర్సిటీ ని నెలకొల్పింది. మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు చేనేత వస్త్రాలు నిలువుటద్దం. చేనేత వృత్తిని తయారు చేసే వృత్తి నిపుణులుగా తయారు చేయడం జరుగుతుంది ప్రభుత్వం. టెక్స్టైల్ కోర్సు ద్వారా విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుంది. భారతదేశంలో అనేక రాష్ట్రాలలో ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉపాధి అవకాశాలు ఉన్నాయని వేముల మార్కండేయులు ఈ సందర్భంగా తెలిపారు. తమ పిల్లలకు మీ కోర్సు పట్ల అవగాహన కలిగించాలి. ఈ సంవత్సరం 2026 27 అడ్మిషన్లు ప్రారంభమైనవి. ఆసక్తి గల విద్యార్థులు వెంటనే తమ పేర్లను రైతుల నేతన్నల మనోధైర్య హెల్ప్ లైన్... వేముల మార్కండేయులు. సెల్.. 9948394061 .. టెక్స్టైల్ హెల్ప్ లైన్ కు ఫోన్ చేయగలరు. అని మనవి

26

## తెలంగాణ వక్స్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేని కలిసిన బండ రమేష్



ప్రజాదివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో గురువారం బక్రీద్ పండుగ సందర్భంగా తన సొంత గ్రామానికి వచ్చిన తెలంగాణ వక్స్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుసేని గారిని అంబేద్కర్ సంఘాల ఉపాధ్యక్షులు మరియు మాజీ వార్డు సభ్యుడు బండ రమేష్ కలిసి వారికి శాలువాతో సత్కరించి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపి ముస్తఫానగర్ గ్రామంలోని సమస్యలపై వినతి పత్రం ఇచ్చి అంబేద్కర్ విగ్రహం ముందు హైమాస్ లైట్ కావాలని కోరడమైనది వారు వెంటనే స్పందించి తొందర్లోనే నేను వేయిస్తానని మాట ఇచ్చారు. బండ రమేష్ వారికి గ్రామస్తులు తరఫున ధన్యవాదాలు తెలిపారు